ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 16, మే 2024 | 16 పేజీలు





# స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత

జిల్లా రిటర్నింగ్ అధికారి వి.పి.గౌతమ్

16వ పేజీలో...



# రవాణా చెక్‌పోస్ట్‌ల ఎత్తివేత

పన్నుల సమీకరణకోసం ఆన్‌లైన్ విధానం
ట్రక్కుల సుఖప్రయాణం
తధ్యమంటున్న ప్రభుత్వం
అక్రమాలు మరింత పెరుగుతాయని మరోవాదన

తెలంగాణా వ్యాప్తంగా 14 చెక్ పోస్ట్‌లకు మంగళం

8వ పేజీలో...

**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** తెలంగాణా వ్యాప్తంగా ఉన్న 14 అంతర్రాష్ట్ర రవాణా చెక్‌పోస్టుల ఎత్తివేతకు సర్కార్ దస్త్రాలు సిద్ధం చేస్తున్నది. దేశంలో జిఎస్‌టి అమల్లోకి వచ్చాక 2017లో సేల్‌ట్యాక్స్ తనిఖీలను ఈ సెంటర్లలో నిలిపివేసిన విషయం తెలిసిందే. ఐతే ట్రాన్స్‌పోర్ట్ రెవెన్యూని మాత్రం కొనసాగిస్తూ వస్తున్నారు. దీనికన్నా ముందుగా ఇంకో విషయాన్ని ప్రస్తావించాలి. 2014లో ఉమ్మడి ఆంధ్ర రెండుగా చీలిన సందర్భంలో ఈ రాష్ట్ర సరిహద్దులుగా ఖమ్మం జిల్లా కల్లూరు-భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట,పాల్వంచ ప్రాంతాల్లో అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు ఏర్పడ్డాయి. సరే 2017లో సేల్‌అండ్‌కమర్షియల్ ట్యాక్స్‌ల అంశంలో ఎలాగూ జిఎస్‌టి పర్యవేక్షిస్తుంది కాబట్టి, ఈ విభాగంలో ప్రత్యేకంగా చెక్‌పోస్టుల్లో వాహన తనిఖీ అవసరం లేకుండా పోయింది. రవాణా చెకింగ్ మాత్రం కొనసాగుతున్నది.

# కబ్జాదారుడి బరితెగింపు

- అధికారుల కనుసన్నల్లోనే అక్రమ నిర్మాణాలు
- నడిచెరువులో ఇల్లును నిర్మిస్తున్న అక్రమార్కులు
- మామూళ్ల మత్తులో రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు..?
- కళ్ల ఎదుటే జరుగుతున్నా పట్టించుకునే వారే లేరు
- వందనం పోనుగు చెరువులో కబ్జాదారుల హవా
- పట్టించుకోని జిల్లా అధికార యంత్రాంగం

2 లో..

**చింతకాని, ప్రభాతవార్త :** వడ్డించేవాడు మనవాడైతే చివరి బంతిలో కూర్చుంటే నేమి రావల్సిన వాటా వస్తుందనే చందంగా ప్రభుత్వ భూములకు రక్షణ కవచంలా ఉంటూ కాపాడుకోవాల్సిన వారే కబ్జాదారుడుతో చేతులు కలిపి సహకరిస్తున్న పరిస్థితులు లేకపోలేదు. పోనుగు చెరువు





# మావోలు అమర్చిన మందుపాతర పేలి దెబ్బతిన్న పోలీసు వాహనం

**చర్ల, ప్రభాతవార్త :** పోలీసులే లక్ష్యంగా అమర్చిన మందుపాతర పేలి పోలీసు వాహనం దెబ్బతిన్న సంఘటన బుధవారం ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో చోటుచేసుకుంది. ఈ మేరకు బీజాపూర్ ఎస్పీ జితేంద్రయాదవ్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.



16వ పేజీలో...



# ఘోర ప్రమాదం

చెట్టును ఢీకొట్టిన కారు
పెట్రోల్ లీకై దగ్ధం
దంపతుల మృతి
మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**బోనకల్, మే 15, ప్రభాతవార్త** ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని ముష్టికుంట్ల గ్రామం వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం పెనుగొలను గ్రామానికి



2 లో..

# ప్రజల సహకారం అభినందనీయం

భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్



8వ పేజీలో...

# కబ్జాదారుడి బరితెగింపు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆక్రమించుకున్నాడని, దానిలో కట్టే నిర్మాణాలు అక్రమ కట్టడాలేనని అధికారులకు తెలిసినా... గాని సంబంధిత ఇరిగేషన్ రెవెన్యూ శాఖాధికారులు అక్రమార్కుడికి వెన్నుదన్నుగా ఉంటూ అన్ని దగ్గరుండి చేయిస్తున్నట్లు కూడా స్పష్టంగా కనిపిస్తుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అక్రమార్కుడిని హెచ్చరించి చర్యలు తీసుకోవాల్సిన అధికారులే... మేమున్నాం నీకు నీ ఇష్టాన్ని రీతిలో చేసుకో... అనే విధంగా అధికారుల మౌనం అద్దం పడుతుందనే విమర్శలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. "రాజుల సొమ్ము... రాళ్ళ పాలు" అయినట్లు ప్రభుత్వ శిఖం భూములను ఆక్రమించుకోవటమే కాకుండా నడి చెరువులో అక్రమంగా ఇల్లును నిర్మిస్తున్న గాని "కల్లుండి కళ్ళు లేని కబోదు"ల్లా అధికారులు వ్యవహరిస్తున్న తీరు రహస్య ఒప్పందాలకు నాంది పలికే విధంగా ఉన్నాయిని పలువురు బహిరంగంగానే పేర్కొంటున్నారు. మండలంలో ప్రభుత్వ రెవెన్యూ ఇరిగేషన్ అదికారులు ఉన్నారా...? లేరా..? ఒకవేళ ఉంటే లేనట్లేనా..? అనే పలు రకాల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మండలంలో ఉన్న ఇరిగేషన్ శాఖలో పనిచేసే అధికారులందరూ నా చేతులలోనే ఉన్నారని, వాళ్ళతో సెటిల్మెంట్ అయిపోయిందని... ఆ కబ్జాదారుడు బహిరంగంగానే అంటున్న సందర్భాలు కూడా లేకపోలేదు. కబ్జాదారుడు దగ్గర నుంచి రూ. లక్షలలో సంబంధిత శాఖాధికారులు భారీ స్థాయిలో ముడుపులు తీసుకొని అక్రమార్కుడికి కొమ్ముకాస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని వందనం గ్రామ శివారులో గంగమ్మ దేవాలయం ఆనుకొని5యున్న పొనుగు చెరువు ఖమ్మం పట్టణానికి చెందిన



ప్రముఖ వైద్యులు సంబంధిత కుటుంబీకులు సగానికి పైగా చెరువుని ఆక్రమించుకొని యమ దర్జాగా అనుభవిస్తున్న సంగతి తెలిసిందే.... ఇలా ఆక్రమించుకొని అనుభవిస్తున్నాడని, గతంలో జిల్లా కలెక్టర్ కబ్జాదారుడుపై చర్యలు తీసుకోవాలని చెప్పినా... గాని క్షేత్రస్థాయి అధికారులు ఏ మాత్రం చలనం లేకుండా ఉండిపోవడంతో నాకు ఎదురేలేదు. బెదిరే లేదనే విధంగా కబ్జాదారుడు ఆక్రమించుకున్న నడి చెరువులో ఏకంగా ఇల్లుని నిర్మాణం చేపట్టటం బరితెగింపుకు హద్దు అదుపు లేకుండా పోయింది. నిత్యం వందలాది సంఖ్యలో అధికారులు తిరిగే వెంకటయపాలెం, చింతకాని ప్రధాన రహదారి వెంట పక్కనే ఉన్న పొనుగు చెరువులో ఇల్లు నిర్మిస్తూ కట్లలు పోసినా... గాని అడ్డుకోవాల్సిన అధికారులు మామూళ్ళు మత్తులో జోగుతుండటంతో అక్రమార్కుడును ఏమీ చేయలేని పరిస్థితిలో మిన్నుకుంటున్నారు. ప్రభుత్వ భూముల్లో అక్రమంగా ఇల్లు నిర్మించడానికి అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయనేది కూడా స్పష్టంగా అర్ధమవుతుంది. ఈ తరహాలో ఇంత బరితెగించి ఇష్టా రాజ్యంగ వ్యవహరిస్తున్న కబ్జాదారులపై జిల్లా ఉన్నతాధికారులు కొరడా రుళిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలిన గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

**- విచారన చేసి తగు చర్యలు తీసుకుంటా....**

తహాశీల్దార్ అనుముల రమేష్ వందన పొనుగు చెరువును ఆక్రమించుకొని అందులో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ కట్టడాల నిర్మాణాలు కబ్జా దారులు చేపట్టిన దానిపై తహాశీల్దార్ అనుముల రమేష్‌ను వార్తా వివరణ కోరగా ఇట్టి విషయం ఇప్పుడే నా దృష్టికి వచ్చిందని పూర్తి స్థాయిలో విచారించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

**- అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటాం....**

ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్ పొనుగు చెరువులో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణ కట్టడాలు కబ్జాదారులు చేపడుతున్నారనే విషయంపై ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్‌ని వార్తా వివరణ కోరగా... ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్ తెలిపారు.



# ఘోర ప్రమాదం

**(మొదటి పేజీ తరువాయి..)**



ఈ ఘటనలో కారు వెనుక సీటులో కూర్చున్న సూర్యనారాయణ దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. అనిల్, నాగరాజులు తీవ్ర గాయాలతో కారులో ఇరుక్కుపోగా సమీపంలో ఉన్న వారు అతికష్టం మీద వారిని బయటికి లాగారు. గాయపడ్డ ఇద్దరిని 108 ద్వారా ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం రిగిన తర్వాత కారులో పెట్రోలు పైపు పగలడంతో మంటలు వ్యాపించి కారు పూర్తిగా దగ్ధమైంది. దీంతో మంటలు ఉవ్వెత్తున ఎగిసి పడడంతో కొంతసేపు భయానక వాతావరణం నెలకొంది. ఫైర్ ఇంజన్ సాయంతో మంటలు అదుపులోకి తీసుకొచ్చారు. సమాచారం అందుకున్న మధిర సిఐ మధు, బోనకల్ ఎస్ఐ మధుబాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కలవర పెడుతున్న వీధి కుక్కల కాటు

***కోదాడ టౌన్,ప్రభాతవార్త:***

కోదాట పట్టణంలో వీధి కుక్కల స్వైర వీహారంతో పలువురు ఇబ్బందుల పాలు అవుతున్నారు. వీధి కుక్కల స్వైర విహారాన్ని అడ్డుకోవాల్సిన అధికారులు సాంకేతిక కారణాలు చూపిస్తూ తమకు సంబంధం లేదని వ్యవహరించడంతో సమస్య తీవ్రస్థాయిలో చోటు చేసుకుంటుంది. కోదాడలోని 30 పడకల వైద్యశాలలో 2024 జనవరి నుండి నేటి వరకు పెద్ద సంఖ్యలో కుక్క కాటుకు గురైన వ్యక్తులు చికిత్స తీసుకోవడమే సమస్త తీవ్రతకు నిదర్శనం. జనవరిలో 444 మంది, ఫిబ్రవరి 370 మంది, మార్చి నెలలో 323 మంది కుక్కకాటుకు చికిత్స చేయించుకోవడం ఈ విషం తీవ్రతను స్పష్టం చేస్తుంది. దీనికి తోడు పలువురు ప్రభుత్వ వైద్యశాలతో సంబంధం లేకుండా ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందిన సంఘటనలు కూడా పట్టణంలో చోటుచేసుకున్నాయి. కోదాడ వైద్యశాలలో కుక్క కాటుకు చికిత్స పొందిన వ్యక్తులలో పట్టణాలతో పాటు పరిసర మండలాల నుండి వచ్చిన వ్యక్తులకు కూడా చికిత్స అందించినట్లు వైద్యశాల సూపర్డెంట్ డాక్టటర్ దశరథనాయక్ తెలిపారు. ఈ విషయంపై కోదాడ మున్సిపల్ కమీషనర్‌ను సంప్రదించగా వీధి కుక్కలను పట్టుకున్నట్లయితే తమపై కేసులు అవుతునందున తాము ఎలాంటి చర్యలు తీసుకోలేమని చెప్పడం గమనార్హం. అసలే వేసవికాలం కావడంతో చిన్నారులు వీధుల్లో ఆటపాటల్లో ఉన్నప్పుడు ఈ వీధి కుక్కలతో ప్రమాదం పొంచి ఉన్న అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వీధి కుక్కల బెడదను నివారించడానికి చట్టపరమైన అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. లేనిపక్షంలో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన సంఘటనలు కోదాడలో కూడా చోటు చేసుకునే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అర్హులందరికి రేషన్‌కార్డులు ఇవ్వాలి

***నడిగూడెం,మే15,ప్రభాతవార్త :***

తెలంగాణ ప్రభుత్వం అర్హులందరికి రేషన్‌కార్డులు ఇస్తామని హామీ ఇచ్చినందున వెంటనే జారీ చేయాలని ధరఖాస్తుదారులు కోరుతున్నారు. ప్రజాపాలనలో ఎంతోమంది రేషన్‌కార్డులకు ధరఖాస్తులు చేసుకున్నారు. అంతకుముందు కూడా తహసిల్దార్ కార్యాలయాల్లో రేషన్‌కార్డుల కోసం ధరఖాస్తులను అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలో రేషన్‌కార్డులు అందజేయడంతో పాటు నిత్యావసర వస్తువులు అయిన పంచదార, పామాయిలు, గోదుమలు, తదితర వస్తువులను అందజేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో చేసిన ధరఖాస్తులను పరిశీలించి రేషన్‌కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించాలని కోరుతున్నారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కూడా ఎన్నికల ప్రక్రియ పూర్తి అవ్వగానే రేషన్‌కార్డులు అందజేస్తామని ముఖ్యమంత్రి, మంత్రులు ప్రకటించారు. ప్రభుత్వ పథకాలను పొందాలంటే రేషన్‌కార్డు తప్పనిసరి అయినందున వెంటనే రేషన్‌కార్డులు మంజూరు చేయాలని ధరఖాస్తుదారులు కోరుతున్నారు.

## హస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

***నడిగూడెం,మే15,ప్రభాతవార్త :***

మండలంలో అంతర్గత సీసీ రోడ్లను నిర్మించిన తరువాత డ్రైనేజీ వ్యవస్థ హస్తవ్యస్తంగా తయారైంది. సీసీ రోడ్లను నిర్మించడంతో మురుగు కాలువలను సక్రమంగా నిర్మించక మురుగునీరు అక్కడే నిలిచిపోతుంది. వర్షాలు కురిసినప్పుడు మురుగునీరు రహదారులపై ప్రవహిస్తుంది. దీంతో పాదాచారులు సైతం నడిచి వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. నీరు నిల్వ ఉండడంతో దుర్గంధం వెదజల్లుతుంది. వీధుల్లో ప్రజలు ఉండలేని పరిస్థితి నెలకొంది. సిమెంట్ రోడ్లు నిర్మించేటప్పుడు డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరిస్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. వర్షపు నీరు, మురుగునీరు నిల్వ ఉండడంతో సీసీ రోడ్లను నిర్మించి కూడా ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఉపాధ్యాయులపై లాఠీచార్జి చేయించడం అమానుషం

**-నారాయణఖేడ్ ఆర్డీఓపై చర్యలు తీసుకోవాలి: టీఎస్ యుటిఎఫ్**

***కోదాడ రూరల్,ప్రభాతవార్త:***

పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించిన ఉద్యోగ ఉపాధ్యాయులపై నారాయణ ఖేడ్ ఆర్డిఓ పోలీసులు చేత లాఠీచార్జి చేయించడానికి టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావులు బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. జీవో 61 ప్రకారం పీఓలకు రోజుకు రూ.600, ఓపీఓలకు రూ.400 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనలను తుంగలో తొక్కి సహాయ రిటర్నింగ్ అధికారులు రెమినరేషన్ చెల్లింపులో కోతలు విధించడం అన్యాయం అన్నారు. జీవో ప్రకారం రెమినరేషన్ చెల్లించాలని ఉపాధ్యాయులు ప్రశ్నిస్తే పోలీసుల చేత కొట్టించడం అప్రజాస్వామికం అన్నారు. ఉపాధ్యాయులపై లాఠీచార్జి చేయించిన నారాయణఖేడ్ ఆర్‌డిఓపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామన్నారు.

## ఎన్నికల విజయవంతనికి కృషి చేసిన ఉద్యోగులకు కృతజ్ఞతలు

***కోదాడ రూరల్,ప్రభాతవార్త:***

కోదాడ అసెంబ్లీ సెగ్మెంట్‌లో నల్గొండ పార్లమెంట్ ఎన్నికలు విజయ వంతంగా పూర్తిచేసిన అన్ని శాఖల ఉద్యోగులకు కోదాడ ఆర్డీఓ, ఎన్నికల అధికారి సిహెచ్.సూర్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల ఉద్యోగులు అధికారుల సమిష్టి కృసితో ఎన్నికల ప్రక్రియ ఎటువంటి లోపాలు లేకుండా పూర్తి చేశామని సంతృప్తి వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ సూచనల మేరకు కోదాడ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగిందని ఆయన తెలిపారు. ఓటింగ్ కూడా పార్లమెంట్ నియోజకవర్గంలో కోదాడ ద్వితీయ స్థానంలో నిలవడం పట్ల ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పూర్తిగా భాగస్వాములైన కోదాడ అసెంబ్లీ సెగ్మెంట్‌లోని అన్ని మండలాల తహసిల్దార్‌ల, రెవెన్యూ సిబ్బంది, స్టేట్ లెవెల్, అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్ల కృషిని ఆయన అభినందించారు..

# తల్లాడ తొలి ఎంపిపి రాయల శేషగిరిరావు హఠాన్మరణం

*తల్లాడ, మే 14, ప్రభాతవార్త*

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక తొలిసారిగా మండల పరిషత్ అధ్యక్షుడిగా మొన్నటి వరకు డిసిఎంఎస్ చైర్మన్‌గా పనిచేసిన రాయల వెంకట శేషగిరిరావు (70) బుధవారం మృతిచెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా హైద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. శేషగిరిరావు తొలి ఎంపిపిగా ఉన్నప్పుడు ఆంగ్ల భాష అనర్ఘళంగా మాట్లాడటంతో పాటు కొంత మంది ఐఏఎస్, ఐపిఎస్‌లతో సత్సంబంధాలు కొనసాగించారు. పంచాయితీ రాజ్ శాఖపై పట్టు కలిగిన శేషగిరిరావు అప్పటి జిల్లా పరిషత్ నుంచి మండలానికి జనాభాకు మించి తాగు నీటి బోర్లు మంజూరు, పాఠశాలలకు పక్కా భవనాలు, అంతర్గత రోడ్లు మంజూరు చేయించడంలో సఫలీకృతులయ్యారు. తనకున్న భాషా పరిజ్ఞానాన్ని అధికారుల వద్ద ప్రదర్శించి, నిధులు మంజూరుతో పాటు అధికారులతో సమన్వయంగా ఉంటూ తన పట్టు సాధించారు. టిడిపిలో శేషగిరి విడిపోయాక ఎన్టీఆర్ తెలుగుదేశంలో చేరి డి లిమిటేషన్‌కు ముందు తల్లాడ మండలం మధిర నియోజకవర్గంలో ఉండగా ఆ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీచేశారు. ఆనాడు ఆ పార్టీ అధ్యక్షురాలు లక్ష్మీపార్వతిని కూడా తన ఇంటికి ఆహ్వానించారు. గంగదేవిపాడు సొసైటి నుండి నాలుగు సార్లు చైర్మన్‌గా ఎన్నికైన శేషగిరిరావు గత పాలక





మండలిలో డైరెక్టర్‌గా పనిచేసి మొన్నటి వరకు డిసిఎంఎస్ చైర్మన్‌గా కొనసాగారు. డిసిఎంఎస్ చైర్మన్‌గా ఉన్న సమయంలో రైతు పండించిన ధాన్యాన్ని డిసిఎంఎస్ కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసి, రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో సఫలీకృతులయ్యారు. గతంలో టిడిపిలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుతం టీఆర్ఎస్ జిల్లా నాయకుడిగా కొనసాగుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కూడా నేరుగా మాట్లాడేవారు. రాయలకు రాజకీయాల్లో శాశ్వత శత్రువు, మిత్రుడిగా ఉన్న జక్కంపూడి కృష్ణమూర్తి ఇటీవల అనారోగ్యానికి గురికాగా ఆయన ఇంటికి వెళ్ళి పరామర్శించారు. రాజకీయాల్లో తనకంటూ ఒక గుర్తింపును పొందడంతో పాటు తనను నమ్ముకున్న కార్యకర్తల కోసం ఆయన ఎక్కడున్నా వారి క్షేమం కోసం పాటుపడ్డారనడంలో సందేహం లేదు. రాయల శేషగిరిరావుకు భార్య, ఇ ద్ద ం ం కుమారులున్నారు.

***మిట్టపల్లిలో విషాదం...***

రాజకీయాల్లో జిల్లాలోనే తనకంటూ ఓ ప్రత్యేకతను సాధించుకున్న రాయల శేషగిరిరావు మరణంతో తన స్వగ్రామం మిట్టపల్లితో పాటు మండల వ్యాప్తంగా విషాదం నెలకొంది. దాదాపు మండల వ్యాప్తంగా ఆయన అనుచరులు ఉండగా శేషగిరిరావు మరణ వార్తను వారు జీర్ణించుకోలేక పోతున్నారు. మొన్నటివరకు పనిచేసిన మంత్రి పువ్వాడ అజయ్ తో కలిసి మండల అభివృద్ధికి కృషిచేశారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గెలుపు కోసం మూడో సారి సత్తుపల్లి నియోజకవర్గంలో ఆయన గెలుపును భుస్కందాలపై వేసుకున్నారు రాయల శేషగిరిరావు. సండ్ర కూడా కృతజ్ఞతగా డిసిఎంఎస్ చైర్మన్ పదవి ఇప్పించడంలో చొరవ చూపారు. ప్రస్తుత ఎంపిపి దొడ్డా శ్రీను, జట్పిటిసి దిరిశాల ప్రమీల ఎన్నికలో శేషగిరిరావు పాత్ర అగ్రభాగాన ఉంది.

# రోడ్డెక్కిన అన్నదాతలు

- రోడ్డెక్కిన అన్నదాతలు- మందకోడిగా సాగుతున్న కొనుగోళ్ళు
- కొనుగోళ్ళు కేంద్రాల్లో పేరుకుపోతున్న ధాన్యపురాశులు- వరి ధాన్యానికి నిప్పు పెట్టి రైతులు ఆందోళన
- దిగుమతికి నిరాకరిస్తున్న మిల్లర్లు - చోధ్యం చూస్తున్న అధికార యంత్రాంగం

*భువనగిరి, బీబీనగర్, ప్రభాతవార్త :*

ఒక్కలను ముక్కలుగా చేసుకున్నారు .. పండించిన పంటలను కొనుగోలు కేంద్రాల వద్దకు తెచ్చారు. అయినా కొనుగోలు చేసే నాధుడే కరువవ్వడంతో ఎండకు ఎండుతూ ... వానకు తడుస్తుండడంతో విసిగి వేసారిన అన్నదాతలు యాదాద్రి జిల్లాలో రోడెక్కి నిరసన తెలియజేస్తున్న దుస్థితి నెలకొంది. నెల రోజులు గడిచిపోతున్నా ధాన్యపు రాశులు కొనుగోలు కేంద్రాలలోనే తూకాల కోసం రోజుల తరబడి నిరీక్షణ చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి తూకాలు నిలిపివేయడంతో కొనుగోలు కేంద్రాలకు వచ్చి ప్రైవేటు క్వాంటాల నిర్వహకులు దర్జాగా తూకాలు వేస్తున్నా అటు వైపు దృష్టి సారించే నాధుడే కరువయ్యాడు. యాదాద్రిభువనగిరి జిల్లాలో 323 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా అధికార యంత్రాంగం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెల రోజులు గడిచిపోతున్నా జిల్లాలో ఏ కొనుగోలు కేంద్రాలను చూసినా తూకాలు వేసిన బస్తాలు .. ఎగుమతి కోసం నిరీక్షణ చేస్తున్న బస్తాలు, తూకాల కోసం ఎదురు చూస్తున్న ధాన్యపు రాశులే దర్శనమిస్తున్నాయి తప్పా ... రైతుల గోసలు మాత్రం తీర్చే నాధుడే కరువవ్వడంతో ఈ నెల 13న పోచంపల్లి మండలం కనుముక్కల గ్రామంలో తూకం వేసిన బస్తాలను ఎగుమతి చేస్తేనే ఓటు హక్కును వినియోగించుకుంటామని పోలింగ్ కేంద్రాల ముందు ధాన్యం బస్తాలతో తీవ్ర నిరసన వ్యక్తం చేసిన సంఘటన మరువకముందే భువనగిరి మండలం సూరపల్లి గ్రామం మదిరె బీఎస్ తండాలో ధాన్యాన్ని తూకం వేయడం లేదంటూ ఏకంగా ధాన్యం నింపుకొచ్చిన బస్తాలతో మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో బైఠాయించి రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. రైతుల ఆందోళనలతో తేరుకోవాల్సిన అధికార యంత్రాంగం సైతం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుని తూకాల కోసం నిరీక్షణ చేస్తున్న ధాన్యపు రాశులను తూకాలు వేయడంతో పాటు తూకాలు వేసిన బస్తాలను ఎగుమతి చేయడంతో మిల్లులకు వెళ్లిన ధాన్యం బస్తాలను సకాలంలో దిగుమతి చేసుకునేలా మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాల్సి ఉన్నా క్షేత్రస్థాయిలో మాత్రం అటువంటి ఆలోచన కసరత్తు కనిపించడం లేదని స్థానిక వ్యవసాయ రైతాంగం అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం ఏకంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని బీబీనగర్ మండలం, గూడూరు మండల కేంద్రంలోని టోల్‌ప్లాజా వద్ద ధాన్యంతో నింపుకొచ్చిన బస్తాలతో త్వీవ్ర నిరసన వ్యక్తం చేసి రోడ్డుపై బైఠాయించారు. దీంతో జాతీయ రహదారిపై గంటల తరబడి రాకపోకలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఇదిలా ఉండగా బుక్కెడు బుక్కెడు నీళ్ళు తాగుతూ కంటికి రెప్పలా కాపాడుకున్న పంటలను దక్కించుకుని పండించిన పంటను అమ్ముకున్నామని కొనుగోలు కేంద్రాలకు వస్తే తమ గోడును పట్టించుకునే నాధుడే కరువయ్యాడని అంటూ బక్కచిక్కిన బక్క రైతులు సంబంధిత అధికార యంత్రాంగంపై దుమ్మెత్తి పోస్తున్నారు. రోజుల తరబడి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తూకం వేయకపోవడంతో అకాల వర్షాలకు తడిసి ముద్దవ్వడంతో ధాన్యం మొలకెత్తే పరిస్థితి దాపురించింది. తూకం వేసిన బస్తాలను ఎగుమతి చేసుకుని మిల్లులకు వెళ్ళిన లారీలు, డీసీఎంలు, మిల్లల వద్ద రోజుల తరబడి దిగుమతి నోచుకోకపోతుండడంతో గుండాల, ఆత్మకూరు, మోత్కూరు, అడ్డగూడూరు, వలిగొండ, పోచంపల్లి, బీబీనగర్, రామన్నపేట మండలాల్లో కొనుగోలు కేంద్రాల్లో తూకాలు మందకోడిగా సాగుతున్నాయి. ప్రభుత్వం ఒకవైపు మధ్య దళారీలకు ధాన్యాన్ని అమ్ముకుని నష్టపోవద్దని కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఒక వైపు జారీ చేస్తున్నా కొనుగోలు కేంద్రాలు నిర్వహించే నిర్వహకులు, ధాన్యం కొనుగోళ్ళను మానిటరింగ్ చేసే అధికారులు మొక్కుబడిగా పర్యవేక్షణ చేస్తుండడంతో తూకాలు జరగక అన్నదాతలు అన్నమో రామచంద్రా అని హరిగోసలు పడుతున్నారు.

## నేరాలు-దారుణాలు

### అనారోగ్యంతో పాత్రికేయుడు మృతి

*కొత్తగూడెం అర్బన్, మే 15 - ప్రభాతవార్త:*



అనారోగ్యంతో చికిత్స పొందుతూ సీనియర్ పాత్రికేయుడు, కరాటే మాస్టర్ పెనుగొండ సదానందం మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పాత్రికేయులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

### సింగరేణి ఉద్యోగి ఇంట్లో చోరీ

*కొత్తగూడెం క్రైం, మే 15 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం సింగరేణి హెడ్డాఫీస్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం చేస్తున్న కుటుంబరావు ఇంట్లో చోరీ జరిగింది. అయితే ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు కొత్తగూడెం వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 12వ తేదీన ఖమ్మం వెళ్లిన తన ఫ్యామిలీతో కలిసి కుటుంబరావు బుధవారం వచ్చారు. ఇంట్లో వచ్చి చూడగా రెండు తులాల బంగారం, 10 తులాల వెండి చోరీకిగురైనట్లు బాధితుడు కుటుంబారావు ఫజర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాపునత చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య

*రఘునాధపాలెం,మే 15, ప్రభాతవార్త:*



తరచూ మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి బుధవారం ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇది. పోలీసులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రఘునాథపాలెం మండలం పరికలపోడుకు చెందిన బానోత్ శ్రీను మద్యానికి బానిసయ్యాడు. ఆరోగ్యం క్షిణించడంతో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందాడు. 17ఏళ్ల క్రితం కుటుంబంలో సమస్యలు తలెత్తిన మూలంగా మద్యానికి అలవాటుపడి అప్పటినుండి వివిధ ఆస్పత్రులు తిరిగి ఓ చికిత్స పొందారు. దీంతో తన ఆరోగ్యం మరింత క్షిణించిందని తెలుసుకున్న మృతుడు మనస్థాపానికి గురై ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. మృతుని కుటుంబ సభ్యులు బానోత్ అనిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### చెట్టును ఢీకొట్టిన కారు

*మణుగూరు, ప్రభాతవార్త, మే 15 :*

మండలం సాంబాయిగూడెం గ్రామం సమీపంలో బుధవారం కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మణుగూరు నుండి బీటీపీఎస్‌కు వెళ్తున్న కారు మరో వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి చెట్టును ఢీకొట్టడంతో కారులోని ప్రయాణికులు స్వల్ప గాయాలయ్యాయి. కారు ఏయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడంతో కారులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలైనట్లు తెలిసింది.

### ఎం.ఎల్.సి ఎన్నికలకు ఏర్పాట్లు

**మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను పకడ్బందీగా అమలు చేయాలి**

**ప్రభాతవార్త, సూర్యాపేట:** ఎం.ఎల్.సి ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. బుధవారం ఎం.ఎల్.సి ఎన్నికలపై జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంకతో కలసి వెబెక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న ఎన్నిక ఉన్నందున జిల్లాలోని ప్రతి డివిజన్‌లో ఎక్కడ కూడా ఎం.సి.సి వైలేషన్ కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని, ఎన్నికల నిర్వాహణకు సిబ్బందిని సమకూర్చాలని సూచించారు. ఎఫ్.ఎస్.టి బృందాలు నిఘా పెంచాలని, అదేవిదంగా 71 పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలు పరిశీలన చేయాలని సూచించారు. ఎం.ఎల్.సి ఎన్నికల నిర్వహణపై 16న గురువారం ఏర్పాటు చేసే సమావేశానికి నోడల్ అధికారులు హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సి.ఈ.ఓ అప్పారావు, ఆర్.డి.ఓలు సూర్యాపేట వేణుమాధవ్, హుజూర్‌నగర్ శ్రీనివాస్, కోదాడ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా స్థాయి బ్రెంచ్ పోటీలకు సిద్ధమవ్వాలి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



జూన్ 2వ తేదీన ఖమ్మంలో జరిగే బెంచ్ ప్రెస్ పోటీలకు క్రీడాకారులు సిద్ధమవ్వాలని అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి జీ.వీ.రామిరెడ్డి, జాయింట్ సెక్రటరి డా.క్రిష్ణప్రసాద్, ట్రెజరర్ మహంతి వెంకటకృష్ణజీ తెలిపారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరి జీ.వీ.రామిరెడ్డి మాట్లాడుతూ .. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఉన్న అన్ని జిమ్ములలో క్రీడాకారులందరూ కోచ్ పర్యవేక్షణలో మంచిగా శిక్షణ అభ్యసించి పోటీలకు సిద్ధమవ్వాలని సూచించారు. ఈ బెంచ్ ప్రెస్ పోటీలలో జూనియర్ క్రీడాకారులు, సీనియర్ క్రీడాకారులకు రూ.300ల ఎంట్రీ ఫీజు ఉంటుందని, ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత టిఫిన్, భోజన సదుపాయం ఉందని తెలియజేశారు. మరిన్ని వివరాలకు 9966588688ను సంప్రదించాలని కోరారు.

## గర్భిణీ మహిళలకు రక్తదానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::



భద్రాచలం పట్టణంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో గర్భిణీ మహిళా అరుణకు డెలివరీకు సరిపడినంత రక్తం లేకపోవడంతో వైద్యులు అత్యవసరంగా రక్తం ఎక్కించాలని కుటుంబసభ్యులకు తెలపడంతో బీసీయం బ్లడ్ డోనర్స్ క్లబ్‌ను సంప్రదించారు. స్పందించిన క్లబ్ ఆర్గనైజర్, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు గాడి విజయ్ ఏ నెగిటివ్ రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా గర్భిణీ మహిళ కుటుంబసభ్యులు, వైద్యులు విజయ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయండి - ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని విజయ్ యువతకు పిలుపునిచ్చారు.

## న్యాయవాదుల సంక్షేమానికి నిధుల ఆమోదం స్వాగతించడం పట్ల హర్షం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సంక్షేమానికి రూ.100 కోట్లు కేటాయించాలని ఆమోదం రాష్ట్ర ప్రభుత్వానికి తెలపగా .. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదాన్ని స్వాగతించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షుడు పొన్నం అశోక్ గౌడ్‌కు భద్రాద్రికొత్తగూడెం కాంగ్రెస్ లీగల్ సెల్ నాయకులు న్యాయవాది బజన సతీష్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. త్వరలోనే సీఎం నిధులు విడుదల చేసే అవకాశం ఉందన్నారు. న్యాయవాధుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందనడానికి సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయమే నిదర్శనమని స్పష్టం చేశారు.

## నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



అధిక విద్యుత్ వినియోగంలో వోల్టేజ్ సమస్యను అధిగమించడం కొరకు సారపాక క్లస్టర్ పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో బుధవారం నూతన ట్రాన్స్ఫార్మర్లు విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. భద్రాచలం ఏడిఈ వేణు పర్యవేక్షణలో సారపాక ఏఈ ఉపేందర్, లైన్మెన్ ప్రసాద్, విద్యుత్ శాఖ సిబ్బంది డిటిఆర్‌లను ఏర్పాటు చేశారు. నాణ్యమైన విద్యుత్ అందించటమే లక్ష్యంగా గ్రామంలో ఎనిమిది నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశారు.

# పాఠశాల, వసతిగృహాల్లోని మైనర్ రిపేర్లు 20వ తేదీలోపు పూర్తి కావాలి

**-చేసిన పనులపై నివేదిక సమర్పించాలి**

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

భద్రాచలం, ప్రభాతవార్త :



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుపబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు విద్యార్థిని, విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా మైనర్ రిపేర్లు ఈ నెల 20వ తేదీ నాటిని అన్ని పనులు పూర్తి చేసి దానికి సంబంధించిన ఫోటోలు తనకు పంపించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. బుధవారం ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని స్పెషల్ ఆఫీసర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ అందుబాటులో ఉన్న స్పెషలాఫీసర్‌లతో పాఠశాలలో మౌళిక వసతుల ఏర్పాట్లు, పూర్తి అయిన పనుల వివరాల గురించి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం పీవో మాట్లాడుతూ .. ప్రతి ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో విద్యార్థిని, విద్యార్థులు అందరూ బెడ్లపైన పడుకునే విధంగా కాట్ కటింగ్ పనులు, పాఠశాల గదిలో గాలి, వెలుతూరు వచ్చేలా 20 లెటర్స్‌కు మెస్ ఏర్పాట్ల పనులు, ప్రతి పాఠశాల వసతి గృహం సర్వసుందరంగా తీర్చిదిద్దడానికి పరిశుభ్రత పనులు, కొన్ని పాఠశాలల్లో డార్మెటరీ తరగతి గదులకు ఆల్ఫాబెట్ల ప్రకారం నెంబర్‌లు వేయించే పనులు, విద్యార్థులు పడుకునే రూములలో నాలుగు బెడ్లకు కలిసి ఒక ఫ్యాన్ తప్పనిసరిగా ఉండే విధంగా డిజైన్ పనులు ఈ నెల 20వ తేదీ నాటికి పూర్తి స్థాయిలో పరగాలని, ఫ్యాన్‌లు, ట్యూబ్‌లైట్ పనులు జరిగిపోవాలని, అదేవిధంగా మంచినీటి సరఫరా ట్యాపులు, టాయిలెట్లు,బాత్రూం, డ్రైనేజీలు శుభ్రంగా ఉండేలా చూడాలని, అలాగే కొన్ని పాఠశాలల్లో డబుల్‌కాట్ మంచాలు ఎక్కువ ఉన్న పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు సరిపడా ఉంచి మిగతా వాటిని వేరే పాఠశాలలకు తరలించాలని, సంబంధిత ఏటిడీవోలు వారి పరిధిలోని పాఠశాలలను తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని, ఇప్పటి వరకు పాఠశాలల్లో జరిగిన పనులను చూడాలని అన్నారు. పాఠశాలల్లో వంట గది షెడ్ ఉన్న చోట కరెంటు కనెక్షన్ చాలా జాగ్రత్తగా చేయించాలని, సంబంధిత స్పెషల్ ఆఫీసర్‌లు ప్రతి స్కూల్ అప్పుడప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలని, ఫ్యాన్‌లు సరఫరా అయిన పాఠశాలల్లో ఏమైనా ఫ్యాన్‌లు చెడిపోతే రెండు సంవత్సరాల వారంటీ ఉన్నందున వాటికి సంబంధించిన వివరాలు త్వరగా తెలియపరిస్తే రిపేర్ చేయించుకోవడానికి అవకాశం ఉంటుందని, సంబంధిత హెచ్ఎంలు, వీటికి సంబంధించిన బాధ్యత తీసుకోవాలని, ప్రస్తుతం పాఠశాలల్లో మిగిలి ఉన్న పనులు జరిగే చోట సంబంధిత హెచ్ఎంలు, హెచ్‌డబ్ల్యూవోలు స్పెషల్ ఆఫీసర్‌లకు సహకరించే విధంగా డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని ప్రత్యేక సర్క్యూలర్ జారీ చేయాలని, పాఠశాలల్లో తలుపులు పాడైపోతే లోకల్‌గా ఉండే వడ్రంగి వారితో తాత్కాలిక మరమ్మత్తులు చేయించాలని, ముఖ్యంగా ఆడపిల్లల పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని పనులు చేయించాలని స్పెషల్ ఆఫీసర్‌లకు ఆదేశించారు. ఈ నెల 24వ తేదీన తప్పనిసరిగా స్పెషల్ ఆఫీసర్‌లందరికి పాఠశాలలలో మౌళిక వసతుల కల్పన పనుల కార్యాచరణ పరిశీలించడానికి రివ్యూ తీసుకోవడం జరుగుతుందని సంబంధిత స్పెషల్ ఆఫీసర్‌లు తప్పనిసరిగా మీ పరిధిలోని పాఠశాలల్లో అన్ని పనులు పూర్తయ్యేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. సత్యనారాయణపురంలో నూతనంగా నిర్మించిన సవతి గృహాన్ని వెంటనే మన ఆధీనంలోకి తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, ఎఫ్‌డీసీ అశోక్, ఏసీఎంవో రమణయ్య, డీటీఆర్‌వోఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏటిడీవో నరసింహారావు, ఏపీవో పవర్ మునీర్‌పాషా, ఏఈ సాలార్, జీసీడీవో అలివేలు, మంగతాయారు, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితురాలికి మీకోసం మేమున్నాం టీం ఆర్థిక సహాయం

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మజ్జారి నాగేశ్వరరావు కుమార్తె కుమారి ఆరోగ్యంతో బాధతుండగా విషయం తెలుసుకున్న మీ కోసం మేమున్నాం టీం రూ.12వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం శెశెట్టి సాంబశివరావు, చింతా నాగబాబుల చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా టీం సభ్యులు మాట్లాడుతూ .. ఆర్థిక వితరణలు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచపోతాయని, ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ కూడా ముందుకొచ్చితమ వంతు సహకరించాలని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ కోరారు. ఈ కార్యర్కమంలో ముమ్మనేని అరవింద్, పరిటాల రమణ, దొడ్డ ప్రభుదాస్, కొంగూరు నర్సింహారావు, దొడ్డి తాతారావు, తాండవ రాయుడు, కొమరవరపు రవి, దొడ్డి సూరిబాబు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధితో యువకుడు మృతి

**-శోకసంద్రంలో లక్ష్మీనగరం గ్రామం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ఎం.డీ.అజ్మత్ (35) అనే యువకుడు కిడ్నీ సమస్యతో బాధపడుతూ బుధవారం మృతిచెందాడు. లక్ష్మీనగరం గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు ఎం.డీ.రబ్బాని కుమారుడైన అజ్మత్ అకాల మృతిపై లక్ష్మీనగరం గ్రామం శోకసంద్రంలో మునిగింది. మృతుడు అజ్మత్ గ్రామంలో అందరితో సన్నిహితంగా ఉండి మృధుస్వభావిగా పేరుపొందాడు. కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ చికిత్సలు పొందుతున్నాడు. కాగా అతని ఆరోగ్య పరిస్థితి విషమించి మృతిచెందాడు. అజ్మత్ మృతిపట్ల వివిధ రాజకీయ పార్టీ నాయకులు, స్నేహితులు కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం ఫ్లీడర్ మరమ్మత్తుల దృష్ట్యా గురువారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని దుమ్ముగూడెం విద్యుత్ శాఖ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.

## అయ్యప్పను దర్శించుకున్న ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, మే 15 :



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ అధ్యక్షులు తుళ్లూరి బ్రహ్మయ్యలు బుధవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి శబరిమలై అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, మాజీ డీసీసీబీ అధ్యక్షులు మువ్వా విజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## బొలిశెట్టి రాములమ్మ మృతికి పలువురు సంతాపం

మణుగూరు, ప్రభాతవార్త, మే 15 :



మణుగూరు మండలం శివలింగాపురం గ్రామంలో ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, స్వాతంత్ర్య సమరయోధులు స్వర్గీయ బొలిశెట్టి నర్సింహయ్య సతీమణి బొలిశెట్టి రాములమ్మ(93) బుధవారం మృతిచెందారు. మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే పలు పార్టీల నాయకులు, పట్టన ప్రముఖులు, లయన్స్ క్లబ్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి మృతదేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళి అర్పించి సంతాపం తెలిపారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్, బీఆర్ఎస్, ఇఫ్టూ, సీపీఐ, టీడీపీ, సీపీఎం పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, లయన్స్ క్లబ్ సభ్యులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# భట్టి సారూ... మధిర మునిసిపాలిటీపై శ్రద్ధ చూపరూ...

## - వార్డుల్లో పేరుకుపోతున్న చెత్తాచెదారం-చెత్త తొలగింపునకు చర్యలు తీసుకోవడంలో అధికారుల నిర్లక్ష్యం

*(మధిరరూరల్-ప్రభాతవార్త):*
మధిర మునిసిపాలిటీ చెత్తకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుంది. మునిసిపాలిటీలోని పలు వార్డులు చెత్తాచెదారంతో నిండిపోయినా వాటి తొలగింపుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. చెత్త తొలగింపుకు ఉపయోగించే ఆటోలు రిపేర్లు గురికావడంతో వార్డులు అపరిశుభ్రతకు నిలయాలుగా మారుతున్నాయి. గతంలో రెండు, మూడురోజులకోసారి వార్డులోని పలు వీధుల్లో





చెత్త ట్రాక్టర్లు, ఆటోలు వచ్చేవి. గత రెండునెలలుగా అవి రాకపోవడంతో ప్రజలే బుట్టల్లో చెత్తను నింపుకొని ఊరి బయట పడవేయాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఈ విషయమై మునిసిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న దాఖలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక వార్డుల్లోని డ్రెయినేజీల్లో పేరుకుపోయిన మురుగును తొలగించేందుకు సిబ్బంది సకాలంలో రాకపోవడంతో వర్షం కురిసిన సమయంలో మురుగు మొత్తం రోడ్లపై పారుతూ తమకు అసౌకర్యంగా ఉంటుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ వద్ద పన్నులు వసూలు చేసేందుకు చూపించే శ్రద్ధ పారిశుధ్య నిర్మూలనలో కన్పించటం లేదని ప్రజలు వాపోతున్నారు. వార్డుల్లోని చెత్తను తీసుకువెళ్లాల్సిన ఆటోలన్నీ రిపేర్ల పేరుతో షెడ్‌కే పరిమితమవుయ్యాయి. గత రెండునెలలుగా ఇదే తంతు కొనసాగిస్తున్నా పన్నుల వసూళ్ళ టార్గెట్‌ను పూర్తిచేయాలని హడావుడి చేస్తున్న కమిషనర్ షెడ్‌కు వెళ్లిన ఆటోలను ఇప్పటివరకు తీసుకురాకపోవడంలో వారి నిర్లక్ష్యవైఖరి స్పష్టంగా కన్పిస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అనేక వార్డుల్లో పందులు స్వైరవిహారం చేస్తున్నా మునిసిపాలిటీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి కొన్ని వార్డుల్లో డ్రెయినేజీల్లో చెత్తను తొలగించకపోవడంతో చిన్నపాటి వర్షానికే డ్రెయినేజీలు పొంగిపొర్లి ఇళ్లు, రోడ్లపైకి నీరు చేరుతుండటంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. మధిర మునిసిపాలిటీలో పారిశుధ్యంపై పలు పత్రికల్లో కథనాలు వచ్చినా అధికారుల్లో చలనం కన్పించటం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. మునిసిపాలిటీలో అస్తవ్యస్తంగా ఉన్న పారిశుధ్య నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు వినతిపత్రాలు ఇచ్చిన



సమయంలో చర్యలు తీసుకుంటామని చెప్పటం మినహా ఆతర్వాత దాని గురించి పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అయినా స్పందించి మధిర మునిసిపాలిటీపై శ్రద్ధ చూపి పారిశుధ్య నిర్మూలనకు చర్యలు తీసుకొనేలా చూడాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# తీన్మార్ మల్లన్నని భారీ మెజార్టీతో గెలిపిస్తాం

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** వరంగల్, ఖమ్మం, ఉమ్మడి నల్లగొండ,, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలోని లక్ష్మీ నరసింహా ఫంక్షన్ హాల్‌లో ఆలేరు నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న హాజరయ్యారు.. ఈ నెల 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు నాయకులు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పోటీగా ఎక్కడాలేరన్నారు. ఎంపీగా చామల కిరణ్ కుమార్ కోసం నిరంతరం పని చేశామని, ఇప్పుడు ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించటం కోసం పనిచేసి భారీ మెజార్టీ ఇస్తామన్నారు.. ఎంపీ చామలతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో మరిన్ని నిధులు తీసుకుని వచ్చి ఆలేరును అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. రేపు రాబోయే ఎన్నికల్లో ప్రతి గ్రామంలో సర్పంచ్, ఎంపీటీసీ ఎలక్షన్స్‌లో ప్రతి నాయకుడిగా తోడ్పాటుగా ఉంటామన్నారు.. మల్లన్న కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా కష్టపడి పని చేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు.





## లబ్ధిదారులకు డబల్ బెడ్ రూములు కేటాయించాలి

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సింగన్నగూడెం వద్ద 2015లో శంకుస్థాపన చేసి నిర్మించిన 565 డబల్ బెడ్ రూమ్‌లను వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు. బుధవారం సింగన్నగూడెంలోని డబల్ బెడ్ రూమ్‌లను పరిశీలించి పనుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసిందన్నారు. ఓట్ల రాజకీయాలతో వారికి పట్టాలు ఇచ్చి ఇండ్లు కేటాయించలేదన్నారు. కోట్ల రూపాయల సంపదతో నిర్మించిన డబల్ బెడ్ రూములు వినియోగం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తపరిచారు. త్రాగునీరు, డ్రైనేజీ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి వెంటనే లబ్ధిదారులకు అందజేయాలన్నారు. డబుల్ బెడ్ రూమ్‌ల వద్ద రక్షణ లేకపోవడంతో ఇంటి కిటికీలను దొంగలు ఎత్తుకు పనుతున్నారని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, వీటిని అరికట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతున్న స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారులు నామమాత్రంగా పరిశీలించారు. తప్ప పరిష్కరించలేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను ఐక్యం చేసి నిరసన తెలుపడంతో పాటు ఆ గదులను వాటికి పట్టాల ప్రకారం కేటాయించి గృహ ప్రవేశం చేయిస్తామని హెచ్చరించారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## నిరుపేద కుటుంబానికి నిత్యావసరాల పంపిణీ



*మధిరరూరల్, మే 15, (ప్రభాతవార్త):*
మధిరలోని ఆజాద్‌రోడ్డులో నివాసముంటున్న రూపానంద జీరాక్స్ సెంటర్ కుటుంబ యజమాని రూప తండ్రి బూరెల మల్లిఖార్జున్‌రావు జ్ఞాపకార్థం ఆయన పుట్టినరోజును పురస్కరించుకొని బుధవారం నిరుపేద కుటుంబానికి నిత్యావసరాలను పంపిణీ చేశారు. ప్రముఖ సామాజిక సేవకుడు, ఆరోగ్య పర్యవేక్షకుడు లంకా కొండయ్య ద్వారా మధిర అండర్‌బ్రిడ్జి సమీపంలో నివాసముంటున్న పులిమంతుల రాజు అనే నిరుపేద కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసరాలు, బియ్యం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రూప, నాగమణి, శైలజ, రుక్మిణి పాల్గొన్నారు.

## శీలం విద్యాలత, వెంకటరెడ్డి వివాహ వేడుకలు



*మధిరరూరల్, మే 15, (ప్రభాతవార్త):*
మునిసిపల్ వైస్‌చైర్మన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి వివాహ వార్షికోత్సవ వేడుకలను బుధవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో మల్లు నందిని సమక్షంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, దారా బాలరాజు, వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండారు నర్సింహారావు, రహీం, అద్దంకి రవికుమార్, 19వ వార్డు కౌన్సిలర్ ధీరావత్ మాధవి విద్యాలత దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మధిర కోర్టును తనిఖీ చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

*మధిరరూరల్, మే 15, (ప్రభాతవార్త):*



మధిరలోని మున్సిఫ్‌కోర్టును బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కోర్టు పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంజూరైన సబ్‌కోర్టు నిర్వహణకుగానూ భవనాలను పరిశీలించారు. భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మున్సిఫ్‌కోర్టు మెజిస్ట్రేట్ కార్తీకరెడ్డి, మధిర సీఐ మధు, టౌన్ ఎస్ఐ సంధ్య, న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, దిరిశాల జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.

# సర్కార్ దవాఖానలో ప్రైవేట్ దందా

**- ప్రైవేట్ రక్త పరీక్షా కేంద్రాలను ఆశ్రయిస్తున్న రోగులు- ప్రభుత్వ ఆస్పత్రుల్లో టెస్టులకు ఆలస్యమే కారణం...**

*పాల్వంచ క్రైం, మే 15- ప్రభాతవార్త:*
పేరుకే సర్కార్ దవాఖానా... కానీ అక్కడ జరిగేది మాత్రం ప్రైవేట్ వైద్యమనే చెప్పాలి... ఎందుకంటే సర్కార్ దవాఖానకు అని పోతే వైద్యులు పరీక్షించి టెస్టులు రాస్తారు... రక్త పరీక్ష చేయించుకోవాలని చెప్తారు... ఖరీదైన మందులు రాస్తారు... ఆ తర్వాత ఇవన్నీ ఇక్కడ దొరకవు కానీ బయట షాపుల్లో ఉంటాయి అని చావుకబురు చల్లగా చెప్పినట్లు చెప్పేస్తారు... నిండా మునిగాక చలివేయదు అన్న చందంగా... గవర్నమెంట్ ఆస్పత్రి అని వెళ్లిన వారికి ప్రైవేట్ టెస్టులకు, మందులకు డబ్బులు దొరక్క నానా ఇబ్బందులు పడుతున్నారు. నిరుపేదలు, వైద్యానికి వేలలో ఖర్చు చేయలేని వారు సర్కార్ ఆస్పత్రులను ఆశ్రయిస్తుంటే అలాంటి వారిని కూడా వదలట్లేరని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదిపాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో జరుగుతున్న తంతు... దీనిపై అధికారులు సైతం నోరు మెదపడం లేదు.

**- సర్కార్ దవాఖానలో ప్రైవేట్ దందా**

ప్రభుత్వ ఆస్పత్రుల్లో టెస్టులు చేయించుకుంటే వాటి రిపోర్టులు త్వరగా ఇవ్వడం లేదు... రిపోర్టులు వస్తేనే మెరుగైన వైద్యం అందిస్తామని వైద్యులు చెప్తుంటారు... చేసేదేమీ లేక ప్రైవేట్ రక్త పరీక్షా కేంద్రాలను ఆశ్రయించక తప్పడం లేదు. ప్రభుత్వ ఆస్పత్రుల వారే ప్రైవేట్



రక్త పరీక్షా కేంద్రాల నిర్వాహకులకు ఫోన్లు చేసి సమాచారం ఇవ్వడంతో వారే స్వయంగా ఆస్పత్రికి వచ్చి దగ్గరుండి రక్త నమూనాలు సేకరించి వెంటనే రిపోర్టులు కూడా ఇచ్చేస్తున్నారు. అసలు ప్రైవేట్ పరీక్షా కేంద్రాల వారికి నిమిషాల్లో వచ్చే రిపోర్టు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉండే సిబ్బంది ఎందుకు ఇవ్వడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**- అందరికీ వాటా.?**

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రైవేట్ రక్త పరీక్షలు చేసే సిబ్బంది ఎందుకు వస్తారు... అసలు వారిని ఎలా అనుమతిస్తారు... ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రత్యేకంగా ల్యాబ్ సిబ్బంది ఉంటారు... వారే అన్ని రకాల పరీక్షలు చేస్తారు... అలా కాకుండా ప్రైవేట్ రక్తపరీక్షా కేంద్రాల సిబ్బంది రావడానికి ఆస్పత్రిలో పనిచేసే వారే బాధ్యులు అంటూ



పలువురు ప్రశ్నిస్తున్నారు. అయితే ప్రైవేట్ వ్యక్తులు వచ్చి వేలకు వేలు వసూలు చేయడంలో ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులకు కూడా ఎంతో కొంత వాటా ఉంటుందని, అందుకనే వారు వచ్చి దర్జాగా రక్త నమూనాలు సేకరించి వెళ్తున్నా కానీ ఎవరూ ఏమీ చెప్పడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అందుకే ఎన్ని కేసులు వచ్చినా అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో నామ మాత్రంగా పరీక్షలు చేసి మిగిలిన వాటన్నింటినీ ప్రైవేట్ పరీక్షా కేంద్రాలకు పంపిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అదే విధంగా ఇక్కడ మందులు లేవని, బయట తీసుకోవాలని, అలాంటి మందులు ఏ షాపులో దొరుకుతాయో కూడా చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోంది. దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి నిరుపేదలకు సర్కార్ వైద్యం అందేలా, ప్రభుత్వ వైద్యశాలలోనే అన్ని రకాల టెస్టులు జరిగేలా, రిపోర్టులు కూడా త్వరగా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రపంచ రికార్డు సృష్టించిన నవ్యశ్రీ

**- ప్రపంచానికి తండ్రిని పరిచయం చేసిన తనయ- సంబురాల్లో కుటుంబ సభ్యులు**

*చంద్రుగొండ, మే 15 - ప్రభాతవార్త:*
మండల కేంద్రమైన చంద్రుగొండ గ్రామానికి చెందిన తేజావత్ నవ్యశ్రీ ప్రపంచ రికార్డుపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం... చంద్రుగొండ మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు ఏరియాకు చెందిన తేజావత్ రాములు - సునీత దంపతులకు ఇద్దరు సంతానం. ఒక అబ్బాయి, ఒక అమ్మాయి ఉన్నారు. తండ్రి శ్రీరాములు దామరచర్ల గ్రామంలో ప్రభుత్వ



పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. తల్లి సునీత ఇంటి పనులు చేసుకుంటూ పిల్లల చదువుపై దృష్టి సారిస్తూ అమ్మాయి చదువుతో పాటు ఏదో సాధించాలి అన్న తపనను అవకాశంగా మలుచుకున్న తల్లి సునీత నీవు మంచి ఉద్యోగం సాధించి కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని నవ్యను పలుమార్లు ప్రస్తావించేది. తల్లి




మాటలను నవ్యశ్రీ పట్టుదలతో ఇంటర్మీడియట్ పూరినత చేస్తూనే ప్రపంచ 195 దేశాల పేర్లను చూడకుండా చెప్తూ సాధన చేస్తూ ఆన్‌లైన్ చూస్తున్న క్రమంలో తను చదువుతున్న ప్రపంచ 195 దేశాల పేర్లను అభిషేక్ చంద్ర అనే అతను డిసెంబర్ 10వ తేదీ 2020న ఒక నిమిషం 58 సెకండ్లలో చదివి ఇంటర్నేషనల్ బుక్ ఆఫన రికార్డు సృష్టించిన రికార్డును చూసిన నవ్య ఎలాగైనా అభిషేక్ చంద్రపై ఉన్న రికార్డును తాను సొంతం చేసుకోవాలని కొన్ని రోజులుగా తమ్ముడు విశ్వతేజ సహాయంతో రిహార్సల్స్ చేసింది. పది రోజులు సాధన చేసిన నవ్య ఆన్‌లైన్ ద్వారా ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డు అడ్రస్‌కు తన పేరును నమోదు చేసుకునేందుకు రూ.7500 రుసుము చెల్లించింది 20.4.2024న తన పేరును ఆన్‌లైన్ చేసుకొని 195 దేశాల పేర్లను కళ్లకు గంతలు కట్టుకొని ఆల్ఫాబెటికల్ ఆర్డర్‌గా ఏ నుంచి జడ్ వరకు 195 దేశాల పేర్లను ఒక్క నిమిషం 11 సెకండ్లలో పూర్తి చేసి ఆన్‌లైన్ చేయడంతో దాన్ని పరిశీలించిన అధికారులు అవాక్కయ్యారు. గతంలో ఒక్క నిమిషం 58 సెకండ్లలో ఉన్న రికార్డును అధిగమించడమే కాకుండా ఆల్ఫాబెటికల్ ఆర్డర్‌గా ఎలాంటి తప్పులు లేకుండా ఒక్క నిమిషం 11 సెకండ్లలో చెప్పడం ప్రపంచంలో ఇదే మొట్టమొదటి సరికొత్త రికార్డుగా సృష్టించిన నవ్యశ్రీ పేరును అధికారికంగా గత నెల 22వ తేదీన అధికారులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తూ యూ ట్యూబ్, ట్విట్టర్ లింక్డ్ ఇన్, వివిధ రకాల




ద్వారా పబ్లిసిటీ చేశారు. బుధవారం నవ్యశ్రీ పేరు ఇంటర్నేషనల్ బుక్ ఆఫన రికార్డుగా సృష్టించిన 18 ఏళ్ల 23 రోజుల తొలి అమ్మాయిగా నమోదైన నవ్యశ్రీకి కుటుంబ సభ్యులు కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించి సంబురాలు జరుపుకున్నారు. కంటే కూతుర్నే కనాలి అన్న పదానికి గౌరవం తెచ్చిన నవ్యశ్రీని అందరూ అభినందించాల్సిందే.

## సమ్మర్ కోచింగ్ క్యాంపు

*పాల్వంచ రూరల్, మే 15 - ప్రభాతవార్త:*
ఐటీడీఏ భద్రాచలం పీవో ప్రతీక్‌జైన్, డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ ఆదేశానుసారం మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు వివిధ క్రీడాంశాలలో 60 మంది బాలురు, 60 మంది బాలికలకు సమ్మర్ కోచింగ్ క్యాంపు నిర్వహించున్నారు. ఆర్చరీ, అథ్లెటిక్స్, చెస్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడాంశాల్లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని క్రీడల అధికారి గోపాలరావు, క్యాంపు ఇంచార్జి కొమరం వెంకటనారాయణలు తెలిపారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## దేశ ప్రజలు రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడాలనే ఆశయంతో ఉన్నారు

**- డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు**



*పాల్వంచ, మే 15 - ప్రభాతవార్త:*
భారతదేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలనే ఆశయంతో ఉన్నారని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు పూర్తి అయిన సందర్భంగా పాల్వంచ పట్టణానికి, మండలానికి చెందిన వందలాది మంది కాంగ్రెస్, మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ నాయకులు బుధవారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహానికి వచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... దేశంలో తెలంగాణ రాష్ట్రంలో అధిక స్థానాలు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి చేజిక్కించుకోరనుందని సర్వేలు చెప్తున్నాయన్నారు. రాహుల్‌గాంధీని ప్రధాని అవ్వడం ఖాయం అని అన్నారు. రాష్ట్రంలో సుమారు 14 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించనుందన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో రామసహాయం రఘురామిరెడ్డి సుమారు 3 లక్షల మెజార్టీతో గెలుసానతరని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముతనతయ్య, మైనార్టీ నాయకులు జానీమియా, రెహమాన్, ఎస్‌కే ఖాజామియా, మధు, గంధం నరినసంహారావు, కాపర్తి వెంకటాచారీ, శిరసాని రమణ, వజ్జల రాము, శ్రీను, కరీం, ఖాజా, కరీం, సాధిక్, రహీంలు పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగదారులు ఈ-కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి

*పాల్వంచ అర్బన్, మే 15 - ప్రభాతవార్త:*
కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన హెచ్‌పీసీఎల్ ఆదేశాల ప్రకారం ప్రతీ గ్యాస్ వినియోగదారుడు ఈ-కేవైసీ తప్పనిసరిగా గ్యాస్ ఇచ్చే డెలివరీ బాయ్‌తో చేయించుకోవాలని, అక్కడ ఏమైనా ఇబ్బంది ఏర్పడితే గ్యాస్ ఆఫీస్‌కు వచ్చి చేయించుకోవాలని హెచ్‌పీ గ్యాస్ మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. మీ ఇంటికి, మా ఆఫీస్ నుంచి మెకానిక్ లేదా మీకు గ్యాస్ ఇచ్చే డెలివరీ



బాయ్‌తో భద్రతా తనిఖీకి వచ్చినప్పుడు తప్పనిసరిగా తనిఖీ చేయించుకోవాలని, మీ రిజిస్టర్ సెల్‌కు వచ్చిన ఓటీపీ చెప్పి అతనితో భద్రత తనిఖీ చేయించుకోవాలని అన్నారు. ఇది పూర్తిగా ఉచితంగానే చేస్తారని, మీరు వాడుతున్న గ్యాస్ పైప్ ప్రతీ ఐదు సంవత్సరాలకు ఒక సారి మార్చుకోవాలని, అది హెచ్‌పీ గ్యాస్ ఆఫీస్ నవభారత్‌లో మాత్రమే కొనేగోలు చేసినతో మీరు పైప్ మార్చుకున్నట్లు మీ వినియోగదారు నంబర్‌కు కంప్యూటర్‌లో అప్‌డేట్ చేయబడుతుందని, ఒకవేళ పైప్ వినియోగానికి పనికిరాకుండా ఉన్నా, దాని వినియోగ పీరియడ్ అయిపోయినా దానిని తీసి కొత్త సురక్ష పైప్ బిగించడం జరుగుతుందని, అది అప్పటి నుంచి ఐదు సంవత్సరాల వరకు పనిచేస్తుందని అన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు ఈ కేవైసీ చేయించుకోవాలని అన్నారు.

# కొత్తగూడెంలో నిజమైన కాంగ్రెస్ వాదులకు ఇబ్బందులు

- చందాలు, దందాలు చేసే వారు పెత్తనం చేస్తున్నారు - పార్టీ పునఃనిర్మాణం కోసం ప్రణాళిక చేస్తా
- స్థానిక సమస్యలను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తా - కాంగ్రెస్‌ను ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు
- టీపీసీసీ మెంబర్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరి



కొత్తగూడెం అర్బన్, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీలో అసలైన కాంగ్రెస్ వాదులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది... చందాలు, దందాలు చేసే వారే పెత్తనం చెలాయించి ఎప్పటినుంచో పార్టీలో ఉన్నవారికి సరైన గౌరవం ఇవ్వడం లేదని టీపీసీసీ మెంబర్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరి అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పూర్తిగా సహకరించారని, వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని, భవిష్యత్తులో ఇది పలు ఇబ్బందికర పరిస్థితులకు దారి తీస్తుందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుతో సీపీఐ అభ్యర్థికి 27 వేల మెజార్టీ వచ్చిన విషయం అందరికీ తెలుసని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికి కొత్తగూడెం నియోజకవర్గంలో 60 వేల మెజార్టీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను పొట్టు పొట్టుగా తిట్టిన వారందరూ నేడు మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన తమ ఆధిపత్యాన్ని చెలాయించే పరిస్థితి నెలకొందని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. పార్టీ అధిష్ఠానం కూడా నిజమైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను పట్టించుకున్న పాపాన పోలేదని వాపోయారు. పార్టీ జెండాను పట్టుకొని మోసిన పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి వారి మనుగడకు ముప్పు ఏర్పడిందని అన్నారు. ఇంతమంది దగా కోరులు, బ్రోకర్‌గాళ్లు తమ వ్యాపారాల కోసం పార్టీలో చేరి అసలైన కాంగ్రెస్ వాదులపై పెత్తనం చెలాయిస్తున్నారన్నారు. కాంగ్రెస్ వాదుల మనోభావాలను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం, ఇసుక, మద్యం దందా చేసేవారు తమ స్వప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరారని, కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ పునఃనిర్మాణం కోసం కష్టపడతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గద్దం రాజశేఖర్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీరా సురేష్ నాయక్, ఓబీసీ టౌన్ అధ్యక్షుడు జయప్రకాష్, మహ్మద్ ఉస్మాన్, షబానా, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

## శ్రీకృష్ణ కుటుంబానికి అండగా ఉంటాం: జెడ్పీ చైర్మన్ కంచర్ల



కొత్తగూడెం, మే 15 - ప్రభాతవార్త: జిల్లా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పోలూరు శ్రీకృష్ణ ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో అశ్వారావుపేటలో ఎన్నికల విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మరణించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఖమ్మంలోని ఆయన స్వగృహంలో జరిగిన అంతిమయాత్ర కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు శ్రీకృష్ణ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. భద్రాద్రి జెడ్పీ కార్యాలయంలో అంకితభావంతో, సేవాభావంతో పనిచేసిన ఉద్యోగే కాక క్రమశిక్షణ కలిగిన ఉద్యోగి అని, ఆయన ఆకస్మిక మరణం కుటుంబ సభ్యులకే కాదు జిల్లా పరిషత్‌కు కూడా తీరని లోటని అన్నారు. ప్రభుత్వంనుంచి వారి కుటుంబానికి రావాల్సిన బెనిఫిట్స్ అందించడానికి, వారి కుటుంబ సభ్యులకు సహకరిస్తూ వెంటనే అందుకు సంబంధించిన ప్రయత్నాలు ప్రారంభించాలని జెడ్పీ అధికారులను కోరారు. నివాళులర్పించిన వారిలో జెడ్పీ సీఈవో ప్రసూనరాణి, డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్, జెడ్పీ సూపరింటెండెంట్ జి.శ్రీనివాస్, అరుణ, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేష్, శ్రీకాంత్‌రెడ్డిలు ఉన్నారు.

## ఎమ్మెల్యే కోరంను పరామర్శించిన కొత్వాల



పాల్వంచ రైం, మే 15 - ప్రభాతవార్త: ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి పుల్లయ్య ఇటీవల మరణించారు. బుధవారం ఆయన దశదిన కర్మల సందర్భంగా టేకులపల్లి మండలం కోయగూడెంలో జరిగిన కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని సంతాపం తెలిపారు. ఎమ్మెల్యే కోరంను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట పాల్వంచ జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య ఉన్నారు.

## గుండెపోటుతో మైనార్టీ నాయకుడు యూసుఫ్ మృతి



చండ్రుగొండ, మే 15 - ప్రభాతవార్త: మండలంలోని తిప్పనపల్లి గ్రామానికి చెందిన మైనార్టీ మండల నాయకులు యూసుఫ్ మియా (60) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. మైనార్టీల సమసయల పట్ల అలుపెరుగని పోరాటం చేసిన ఆయన హఠన్మరణం మైనార్టీలకు తీరని లోటని పలువురు అభిప్రాయ పడనడరు. ఆయన మృతికి సంతాపం తెలిపారు. మృతుడికి భార్య గాలీబ్‌బీ, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## శక్తిసదన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా జడ్జి భానుమతి



కొత్తగూడెం లీగల్, మే 15 - ప్రభాతవార్త: విద్యానగర్ కాలనీ కొత్తగూడెంలో ఉన్న శక్తిసదన్ కేంద్రాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి బుధవారం సందర్శించారు. ఆపదలో ఉన్న మహిళలకు ఆశ్రయం, ఆహారం, దుస్తులు,



వైద్యం, సంరక్షణ లాంటి ప్రాథమిక అవసరాల కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని న్యాయమూర్తి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మహిళలు, బాలికలకు న్యాయ సహాయం, మార్గదర్శకత్వం కల్పించి వారికి పూర్తి భరోసా కల్పించాలని న్యాయమూర్తి సూచించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి నిరాధరణకు గురైన బాలికల సమస్యలను తెలుసుకొని వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ నిరంజన్‌రావు, న్యాయవాదులు పార్వతి, మ ఎండు రాజమల్లు, శక్తి సదన్ నిర్వాహకులు ప్రభావతి, సఖి సెంటర్ అడ్మిన్ శుభశ్రీ, పారాలీగల్ వాలంటీర్ రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్‌కు పితృవియోగం



రుద్రంపూర్, మే 15 - ప్రభాతవార్త: సీనియర్ పాత్రికేయుడు, మన తెలంగాణ చుంచుపల్లి మండల రిపోర్టర్ నరసింహస్వామి తండ్రి గోపగాని గురుమూర్తి బుధవారం తెల్లవారు జామున మృతిచెందారు. అనారోగ్యంతో బాధపడుతున్న గురుమూర్తి మరణవార్త తెలుసుకున్న ప్రముఖులు, పాత్రికేయ మిత్రులు వారి ఇంటికి వెళ్లి ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

## హెడ్డాఫీస్ ఉద్యోగుల కోసం మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని పునఃప్రారంభించాలి



కొత్తగూడెం, మే 15 - ప్రభాతవార్త: సింగరేణి హెడ్డాఫీస్ ఉద్యోగుల కోసం కార్పోరేట్ హెడ్డాఫీస్ క్యాంటీన్‌లో మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని పునఃప్రారంభించాలని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బీఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ మాధవ్‌నాయక్ అన్నారు. ఈ మేరకు జీఎం పర్సనల్ ద్వారా డైరెక్టర్ (పా)కు మెమోరాండం సమర్పించారు. గతంలో హెడ్డాఫీస్‌లో అలానపహారంతో పాటు మధ్యాహ్న భోజనం సరఫరా చేసేవారు. కోవిడ్ 19 మహమ్మారి కారణంగా, కోవిడ్ ప్రోటకాల్‌ను అనుసరించి క్యాంటీన్ మూసివేయబడిందని, కోవిడ్ మహమ్మారి నుంచి సాధారణ పరిస్థితులకు వచ్చిన తర్వాత హెడ్డాఫీస్‌లో క్యాంటీన్ సదుపాయం ఏర్పాటు చేశారని, ఓసీ గనుల్లో పనిచేస్తున్న కార్మికులకు మధ్యాహ్న భోజనం తిరిగి ప్రారంభించారని, సింగరేణి హెడ్డాఫీస్‌లో కూడా మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, సుందర్ రాంసింగ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



కొత్తగూడెం అర్బన్, మే 15 - ప్రభాతవార్త: ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి పుల్లయ్య ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన దశదిన కర్మల కార్యక్రమం నిర్వహించారు. టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రం కాంగ్రెస్ నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) పాల్గొని పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# రవాణా చెక్‌పోస్టుల ఎత్తివేత



**రవాణా చెక్‌పోస్టుల ఎత్తివేత**

**తెలంగాణా వ్యాప్తంగా 14 పోస్టులకు మంగళం**

**పన్నుల సమీకరణకోసం ఆన్‌లైన్ విధానం**

**ట్రక్కుల సుఖప్రయాణం తధ్యమంటున్న ప్రభుత్వం**

**అక్రమాలు మరింత పెరుగుతాయని మరోవాదన**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

తెలంగాణా వ్యాప్తంగా ఉన్న 14 అంతర్రాష్ట్ర రవాణా చెక్‌పోస్టుల ఎత్తివేతకు సర్కార్ దస్త్రాలు సిద్ధం చేస్తున్నది. దేశంలో జిఎస్‌టి అమల్లోకి వచ్చాక 2017లో సేల్‌ట్యాక్స్ తనిఖీలను ఈ సెంటర్లలో నిలిపివేసిన విషయం తెలిసిందే. ఐతే ట్రాన్స్‌పోర్ట్ రెవెన్యూని మాత్రం కొనసాగిస్తూ వస్తున్నారు. దీనికన్నా ముందుగా ఇంకో విషయాన్ని ప్రస్తావించాలి. 2014లో ఉమ్మడి ఆంధ్ర రెండుగా చీలిన సందర్భంలో ఈ రాష్ట్ర సరిహద్దులుగా ఖమ్మం జిల్లా కల్లూరు-భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట,పాల్వంచ ప్రాంతాల్లో అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు ఏర్పడ్డాయి. సరే 2017లో సేల్‌అండ్‌కమర్షియల్ ట్యాక్స్‌ల అంశంలో ఎలాగూ జిఎస్‌టి పర్యవేక్షిస్తుంది కాబట్టి, ఈ విభాగంలో ప్రత్యేకంగా చెక్‌పోస్టుల్లో వాహన తనిఖీ అవసరం లేకుండా పోయింది. రవాణా చెకింగ్ మాత్రం కొనసాగుతున్నది. దేశంలోని 80శాతానికి పైగా రాష్ట్రాలు ప్రత్యేకించి ఉత్తర భారతదేశం నుంచి ఈశాన్య రాష్ట్రాలకు నిత్యం 1000కి పైగా సమస్త వస్తురవాణా ట్రక్కులు అశ్వారావుపేట చెక్‌పోస్ట్‌గుండా ఇటునుంచి అటు అటునుంచి ఇటు ప్రయాణిస్తుంటాయి. 24గంటల కాలవ్యవధిలో ఈ పోస్ట్‌నుంచి రూ.2లక్షల ఆదాయం సమకూరుతున్నది. అంటే నెలకు రూ.60లక్షలు. సంవత్సరానికి రూ.7కోట్ల20లక్షలకు పైమాటే. ఈ పరిస్థితుల్లో తాజాగా కేంద్ర ఉపరితల రవాణా మంత్రిత్వశాఖ వారు రవాణా చెక్‌పోస్టులను ఎత్తేయాలని నిర్ణయించారు. మన తెలంగాణాలో నిజామాబాద్ జిల్లాలోని సలూరా, ఆదిలాబాద్ లోని ఆదిలాబాద్, సంగారెడ్డిలోని జహీరాబాద్, కామారెడ్డిలోని మద్నూర్, నిర్మల్‌లో భైంసా, కొమరంభీంఆసిఫాబాద్‌లో వాంకిడి, జోగులాంబలోని అలంపూర్, నారాయణ్‌పేట్‌లో కృష్ణ, నల్గొండలో నాగార్జునసాగర్, విష్ణుపురం, సూర్యాపేటలో కోదాడ, ఖమ్మం జిల్లా కల్లూరు, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో అశ్వారావుపేట,పాల్వంచ రవాణా చెక్‌పోస్టులు ఒకటిరెండు మాసాల్లో పూర్తిగా ఎత్తివేసేందుకు అధికారిక ఏర్పాట్లు జరుగుతున్నాయి.

### ట్రక్ ఆపరేటర్ల విజ్ఞప్తి మేరకే నిర్ణయం

దేశవ్యాప్తంగా ఉన్న రవాణా చెక్‌పోస్టులను ఎత్తివేయాలంటూ "ఆలిండియా మోటారు ట్రాన్స్‌పోర్ట్ కాంగ్రెస్" వారు ప్రధాని నరేంద్రమోదికి చేసిన విజ్ఞప్తిమేరకు ఈ తాజా నిర్ణయం తీసుకున్నారు. 9రాష్ట్రాల్లో ఈ రవాణా చెక్‌పోస్టుల వల్ల భారతదేశంలో ప్రస్తుతం రవాణా సేవలందిస్తున్న 17మిలియన్ ట్రక్కుల ప్రయాణ సమయం వృధా అవడమే కాకుండా, కొందరు అవినీతి అధికారుల వేధింపులకు అవస్థలు పడుతున్నామని, చెక్‌పోస్టుల వద్ద తనిఖీల పేరుతో గంటలగంటలు వేచి ఉండవలసి వస్తున్నదని, దీంతో జాతీయ రహదారుల మీద ట్రాఫిక్ అంతరాయం కూడా ఏర్పడుతున్నదని అందులో నివేదించారు. అందువల్ల మేకిన్‌ఇండియా నినాదంతో రూపుదిద్దుకున్న జాతీయ రవాణా విధానం ప్రకారం ఈ రంగంమీద విధింపబడిన 5శాతం జిఎస్‌టిని ఆన్‌లైన్ విధానం ద్వారా సేకరించుకుని, తమ రవాణా కాలంలో 20శాతాన్ని ఆదా చేయాలని ఈ అసొసియేషన్ నాయకులు బాల్‌మల్‌కిత్ సింగ్ ప్రధానికి ఇచ్చిన విజ్ఞాపన పత్రంలో కోరడం జరిగింది. దీనికితోడు గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లో అత్యధికంగా బిజెపి కి చెందిన అనేకమంది ప్రముఖుల రవాణా ట్రక్కులే అధికంగా ఉన్నకారణంగా కూడా ఈ విషయంలో కేంద్రం వేగంగా స్పందించినట్లు సమాచారం.

### అవినీతి మరింత పెరుగనున్నదా

రవాణా పన్నుల విధానంలో ఆన్‌లైన్ సిస్టంని ప్రవేశపెట్టి ట్రాన్స్‌పోర్ట్ విభాగాన్ని సరళతరం చేయడం వల్ల లాభాలతో పాటు నష్టాలు కూడా అంతేస్థాయిలో ఉంటాయని అంటున్నారు. జాతీయ రహదారులపై ప్రయాణించే అంతర్రాష్ట్ర సరుకురవాణా వాహనాల విషయంలో ఏవాహనం ఆన్‌లైన్ ద్వారా పన్ను కట్టిందో తెలుసుకునేందుకు పటిష్ఠమైన వ్యవస్థ ఉండదు. ఇందుకోసం విజిలెన్స్‌ఆఫీసర్లను పెడతామని చెబుతున్నారు. వారు ప్రతీ వాహనాన్నీ తనిఖీ చేయలేరుకదా. ఏదోఅరకొర "ర్యాండమ్" వెరిఫికేషన్ మాత్రమే సాధ్యమవుతుంది. ఇప్పుడంటే రాష్ట్ర సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఉండటం వల్ల, ప్రతీ వాహనం చెక్ అవుతుంది. ఇదే లేనిరోజున ఈ విజిలెన్స్ అధికారుల ఇష్టారాజ్యమవుతుందనే విమర్శలు కూడా అప్పుడే మొదలయ్యాయి. తనిఖీల సందర్భంగా ప్రతీ అధికారీ నిజాయితీగా ఉంటారని, ఎక్కడా అవినీతికి ఆస్కారం ఏర్పడదని ఎవరైనా గ్యారంటీ ఇవ్వగలరా ? కొత్త ఆన్‌లైన్ విధానం వాళ్ళ వ్యక్తిగత ఆదాయాన్ని కూడా పెంచకుండా ఉంటుందా ? అనే ప్రశ్నలకు కూడా ప్రభుత్వం సమాధానాలు వెదకాలి. ఏదిఏమైనా మరో రెండు మాసాల్లో బోర్డర్ చెక్‌పోస్టులను ఎత్తివేస్తున్నారు. పొరుగున ఉన్న ఆంధ్రాల్లో ఇప్పటికే "ఇప్రగతి" యాప్ ద్వారా ఆన్‌లైన్ విధానం అమలులో ఉండగా, మనకు మాత్రం "టిఎస్‌ట్రాన్స్‌పోర్ట్" ద్వారానే ట్రాన్స్‌పోర్ట్ రెవెన్యూని సమీకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



## తీన్మార్ మల్లన్న గెలుపునకు కృషి చేయాలి

**-పార్లమెంట్ ఓటింగ్‌పై సమీక్ష నిర్వహించిన పొదెం వీరయ్య**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



వచ్చే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని డీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం ఆ పార్టీ మండల అధ్యక్షుడు వీరమాచినేని వినీల్ అధ్యక్షతన బుధవారం నడికుడి గ్రామం వద్ద వీవీఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య హాజరై మంగళవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దుమ్ముగూడెం మండలంలోని 40 బూత్‌ల్లో పోలింగ్ జరిగిన తీరును కాంగ్రెస్ పార్టీకు లభించే ఓట్ల మెజార్టీపై కాంగ్రెస్ శ్రేణులతో చర్చించారు. దుమ్ముగూడెం మండలంలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీపై మొగ్గు చూపారని, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌కు దుమ్ముగూడెం మండలంలో అత్యధిక మెజార్టీ వస్తుందని రివ్యూ అనంతరం పొదెం వీరయ్య తెలిపారు. అలాగే రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులు ఇదే ఉత్సాహంతో పనిచేసి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కూడా దుమ్ముగూడెం మండలంలోని 37 గ్రామపంచాయతీలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా ఇప్పటి నుంచే ప్రణాళికలు రచించుకోవాలని, క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం వలన దుమ్ముగూడెం మండలంలోని పలు సమస్యలను త్వరిత గతిన పూర్తి చేసేందుకు అదిష్టానంపై ఒత్తిడి తెచ్చి ర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మద్ది కుమారి, నాయకులు కంగాల వెంకటేష్, తెల్లం భీమరాజు, లంక శివకుమార్, పూజారి సూర్యచంద్రరావు, కనుబుద్ది దేవా, కెల్లా శేఖర్, తోటమళ్ళ సుధాకర్, కెల్లం హరి, రాజారెడ్డి, వర్సా చిన్నారావు, తెల్లం వరలక్ష్మి, శివరామకృష్ణ, సందీప్‌రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న డీసీసీబీ మేనేజర్‌కు సన్మానం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం బ్రాంచ్ డీసీసీబీ మేనేజర్ కే.నర్సింహారావు క్యాషియర్ డీ.కేశవరావుకు బదిలీ అయ్యింది. ఈ సందర్భంగా దుమ్ముగూడెం సొసైటీ చైర్మన్ కిలిమి ఎల్లారెడ్డి సిబ్బంది బదిలీపై వెళ్తున్న మేనేజర్ కే.నర్సింహారావును శాలువాతో సన్మానించారు. వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘ సీఈవో యూ.ముత్తయ్య, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సహకారం అభినందనీయం

**-సజావుగా ఎన్నికలు జరగడం పట్ల హర్షం**

**-పినపాక ఏఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 15 :**



పినపాక నియోజకవర్గంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు ప్రజల సహకారం ఎంతో అభినందనీయమని పినపాక ఏఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా జరగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మార్చి 16 నాటి నుండి నోటిఫికేషన్, పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు ఎంతగానో సహకరించి ఎన్నికల ప్రశాతంగా జరిగేందుకు వారి భాగస్వామ్యం మరువలేనిది అన్నారు. సమస్యాత్మక మండలాలైన కరకగూడెం, గుండాల, ఆళ్లపల్లిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులు, అనధికారులు, నియోజకవర్గ ప్రజలు ముఖ్యంగా పాత్రికేయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సజావుగా ఎన్నికలు జరిగేందుకు ప్రత్యేక బాధ్యతలు తీసుకుని విధులు నిర్వర్తించిన మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి, నాయబ్ తహసీల్దార్ ఎలక్షన్ కె.నాగరాజు, రెవెన్యూ సిబ్బందితోపాటు విధులు నిర్వహించిన ప్రతి ఒక్కరికి అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## నగర ట్రాఫిక్ ఏసిపి బాణాల శ్రీనివాసులు



క్రైంఖమ్మం, మే 15, ప్రభాతవార్త:
ఖమ్మం మార్కెట్‌లోకి నూతన టెక్నాలజితో విడుదలవుతున్న వివిధ రకాల మోడళ్ల వాహనాలను దృష్టిలో పెట్టుకొని ప్రతిఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నగర ట్రాఫిక్ ఏసిపి బాణాల శ్రీనివాసులు సూచించారు. బుధవారం మహీంద్ర అండ్ మహింద్ర వారు షోరూం నందు ప్యాసింజర్ వెహికల్ డిజైన్ మోడల్ వెహికల్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కట్ చేసిన అనంతరం బహిరంగ మార్కెట్‌లోకి విడుదల చేశారు. తెలంగాణలో అతిపెద్ద డీలర్ సంస్థ అధికృత డీలర్ వివిసి మోటర్ల ద్వారా ఖమ్మం నగరంలో ప్రమాదాలనివారణకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని తద్వారా అవగాహన కల్పించాలని వివిసి మోటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంకాయలపాటి రాజేంద్రప్రసాద్‌కు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి వాహనాలు మద్యతరగతి వారికి అందుబాటులోకి రావడం ఇందన పొదుపుతో పాటు మైలేజి కూడా కలిసి వస్తుందని పేర్కొన్నారు. తక్కువ బడ్జెట్‌తో సెప్టీ విషయాల్లో టాప్ వెహికల్‌తో పోటీపడే ఈ వాహనం ఎక్స్‌యువి 3/0 వాహనాల ద్వారా ప్రతి మనిషికి గోల్డెన్ అవర్‌తో పాటు ప్రమాదాలు జరిగిన సందర్బాల్లో సామాజిక బాధ్యతగా 108కి సమాచారం అందించి సమీపంలో ఉన్న వైద్యశాలలకు తరలించాలని కోరారు. ట్రాఫిక్ విషయాల్లో వివిసి ట్రస్ట్ ఎల్లవేళలా సిద్దంగా ఉందని తమ వంతు పోలీస్ శాఖకు సహాయ సహకారాలు అందిస్తామని సిఎండి రాజేంద్ర ప్రసాద్ వర్చువల్ ద్వారా మహింద్ర వాహనాల సెప్టీ విషయంలో చాలా అడ్వాన్సుగా ఉంటా యని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు మహింద్రా వినియోగదారులు, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## 19న కేటిఆర్ ఖమ్మంకు రాక

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:



పట్టభద్రుల ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి భారసా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామరావు ఈ నెల 19న జిల్లాకు రానున్నారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటి చేస్తున్న రాకేష్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఈ ప్రచారం చేయనున్నారు. 18న రాత్రి ఖమ్మంకు చేరుకొని ఇక్కడే బస చేస్తారు. 19న ఉదయం సర్దార్‌పటేల్ స్టేడియంలో వాకర్స్ బృందాన్ని కలిసి తమ పార్టీ అభ్యర్ధి ఓటు వేయమని కోరనున్నారు. తదనంతరం ఖమ్మంలోని డాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి అక్కడ కూడా ఓట్లు అడుగుతారు. తదనంతరం సూర్యపేటకు చేరుకుంటారు. తిరిగి 21వ తేదిన 23న ప్రచారాలకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో కేటిఆర్ పర్యటించనున్నారు.

# మే 19న సిపిఎం ఖానాపురం హావేలి ఆఫీస్ ప్రారంభోత్సవం

## హాజరుకానున్న కేరళ మాజీ వైద్యశాఖ మంత్రి శైలజ టీచర్



కార్పొరేషన్, మే15, ప్రభాతవార్త:
నగరలోని ఇందిరానగర్ వద్ద నిర్మించిన సిపిఎం ఖానాపురం హావేలి కార్యాలయాన్ని ఈనెల 19వ తేదిన ప్రారంభిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఖానాపురంహావేలి ఆఫీసులో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం దొంగల తిరుపతిరావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో నున్నా మాట్లాడుతూ అమరజీవి సత్తెనపల్లి రామకృష్ణ స్మారక భవనం పేరుతో ఖానాపురం హావేలి కార్యాలయం నిర్మించామన్నారు. ఈ భవన ప్రారంభోత్సవానికి కేరళ మాజీ వైద్యశాఖ మంత్రి శైలజ టీచర్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ భవన ప్రారంభోత్సవం సందర్భంగా సిపిఎం కార్యాలయం నుండి సాయంత్రం 4గంటలకు రెడ్‌షర్ట్ వాలంటీర్ల కవాతు నిర్వహిస్తున్నట్లు ఈ కవాతు సిపిఎం జిల్లా ఆఫీసు సుందరయ్యబ భవనం వద్ద ప్రారంభమై హావేలి ఆఫీసు వద్దకు చేరుకుంటుందన్నారు. అనంతరం కార్యాలయం వద్ద భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సభకు సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతారని తెలిపారు. భవన ప్రారంభోత్సవానికి సిపిఎంశ్రేణులు, అభ్యుదయవాదులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు యర్రా శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వరరావు, బుగ్గవీటి సరళ, వై.విక్రమ్, మాచర్ల భారతి, మీరా సాహెబ్, యర్రా శ్రీనివాస్, జబ్బార్, బండారు రమేష్, మెరుగు సత్యనారాయణ, కెవీ నవీన్, భూక్య శ్రీనివాస్, కుర్రి వెంకట స్వామి, రమ్య,
అమరావతి, బీవీకే ఇంచార్జ్ శ్రీనివాసరావు, తోట నాగరాజు, కే.పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-I, యూపిఎస్సీ సివిల్ సర్వీస్‌లకు గ్రాండ్ టెస్ట్‌ల నిర్వహణ

ఖమ్మం విద్యావిభాగం, మే 15, ప్రభాతవార్త:
బీసీ స్టడీ సర్కిల్ ఖమ్మం టీఎస్పీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమ్స్ యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ 10 నమూనా పరీక్షల కోసం అభ్యర్దులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జి.శ్రీలత ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అర్హత గల అభ్యర్థులు టిఎస్పీఎస్సీ గ్రూప్-1 ఆఫ్లైన్ గ్రాండ్ టెస్ట్‌లను బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఖమ్మం నిర్వహిస్తారని, యూపీఎస్సీ సివిల్ సర్వీస్ 2024 ఆఫ్లైన్ హైద్రాబాద్‌లో మాత్రమే నిర్వహిస్తారని తెలియజేశారు. టీఎస్పీఎస్సీ గ్రూప్-1 నమూనా పరీక్షలను ఈనెల 18, 20, 22, 24, 25, 27, 29, 31 జూన్ 1, జూన్ 3న నిర్వహించనున్నారు. అదే విధంగా యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ నమూనా పరీక్షలను ఈనెల 23, 26, 28, 30, జూన్ 2, 4, 6, 8, 10, 12న నిర్వహిస్తున్నామని వారు తెలియజేశారు. రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి టిఎస్ బిసి స్టడి సర్కిల్.సిజి.గౌట్.ఇన్ ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించాలన్నారు. మరింత సమాచారం కోసం 08742-227427, 9059793456, 9666436042, 9652161850కు, బీసీ స్టడీ సర్కిల్ ఖమ్మం కార్యాలయం ఎన్టీఆర్ సర్కిల్ బైపాస్‌రోడ్ నందు సంప్రదించగలరు.

# ఆర్‌జెసి ఫలితాల్లో త్రివేణి అగ్రస్థానం



ఖమ్మం విద్యావిభాగం, మే 15, ప్రభాతవార్త:
ఇటీవల విడుదలైన టీఎస్ఆర్‌జెసి ఫలితాల్లో ఖమ్మంనగరంలోని త్రివేణి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. ఈ ఫలితాల్లో మోక్షితాసాయి 126, వివిఎస్ఎస్ లక్ష్మి 124, ఎం.వెంకటేశ్వర్లు 114 మార్కులు శ్రీహిత 113 మార్కులు, సాయిసాత్విక 109, నేహాశ్రీ 109, అభిరాం 106, చిన్మయి 105, వందకు పైగా 8 మంది మార్కులు ఎం.సాత్విక్ 99, తపస్వి 98, గోపాల్‌చంద్ర 96 మార్కులు 90కి పైగా 12 మంది 80మార్కులకి పైగా 19 మంది సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించడం త్రివేణి విద్యార్థులకు అలవాటని, అది సాధారణంగా జరిగే విషయమేనని ఆయన అన్నారు. అదే విధంగా పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కేవలం ఎస్ఎస్సి ఫలితాల్లోనే కాదు ఏ పోటీ పరీక్షల్లో అయినా త్రివేణి విద్యార్థులు ముందంజలోనే ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కృష్ణవేణి, త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, ఆశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్నికల విదుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు తగిన రెమ్యునరేషన్ అందించాలి

### -వివిధ ఉపాధ్యాయ సంఘాల డిమాండ్



*మహబూబాబాద్,మే15,ప్రభాతవార్త*

ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల విదుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులందరికి తగిన రెమ్యునరేషన్ ఇవ్వాలని జిల్లా పిఆర్‌టియు అధ్యక్షుడు సంకా బద్రినారాయణ కోరారు. బుధవారం వివిధ సంఘాల నాయకులతో కలసి జిల్లా కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 2024సాధారణ ఎన్నికల్లో విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు పివో, ఏపివోలకు రూ.3150 ఇవ్వాల్సి ఉండగా మహబూబాబాద్ జిల్లాలో మాత్రం 2550మాత్రమే చెల్లించారన్నారు. ఏపివోలకు రూ.1750చెల్లించాల్సి ఉండగా 1350మాత్రమే చెల్లించా రన్నారు. ఇతర జిల్లాల్లో ఎన్నికల కమిషన్ ఉత్తర్వులను అనుసరించి సరైన మొత్తాన్ని చెల్లించారని మహబూబాబాద్‌జిల్లాలో మాత్రం తక్కువ రెమ్యునరేషన్‌ను చెల్లించారన్నారు. వేంటనే అధికారులు పునరాలోచించి ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల ప్రకారం రెమ్యునరేషన్ చెల్లించాలని అదేవిధంగా నాలుగు రోజుల విదులకు సంబందించి డ్యూటి సర్టిఫికేట్స్ ఇప్పించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# అంగన్‌వాడీ టీచర్ దారుణ హత్య...!

*మొదటి పేజి తరువాయి :*

తునికాకు సేకరణలో భాగంగా గంగారం గ్రామస్తులు తునికాకు సేకరణ కోసం నీళ్ళవాగు గుట్ట అవతలికి వెళ్లారు. ఆకు సేకరిస్తున్న క్రమంలో నీళ్ళ వాగులోకి దిగారు. వాళ్ళ ఎదుటనే మహిళ మృతదేహం కనిపించింది. మహిళలు చూసి ఆశ్చర్యపోయి వాగులో ఉన్న మృతదేహం ఉందని మగవాళ్ళకు చెప్పారు. దీంతో అందరూ కలిసి మృతదేహం వద్దకు వచ్చి చూశారు. నిజం కావడంతో ఈ విషయాన్ని తాడ్వాయి పోలీసులకు సమాచారం అందించారు. అదేవిధంగా ఏటూరు నాగారం మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామంలోని కుటుంబ సభ్యులకు సైతం తెలిపారు. విషయం అంతా దావణంలా వ్యాపించింది. కాటాపురం చుట్టుపక్కల గ్రామాలలో వ్యాపించడంతో తెలిపిన వారంతో నీళ్ళ వాగు వద్దకు వచ్చారు. అప్పటికే అటవీ పోలీసులు చేరుకున్నారు. వాగులో మృతదేహాన్ని పరిశీలించారు. వాగులో పడుకుని ఉండగా గొంతు నుమిలి హత్య చేసినట్లు







తెలుస్తుందని, అంతేకాకుండా గొంతు నుమిలే సమయంలో కాళ్ళు పట్టుకుని దగ్గరకు వత్తినట్లు కనిపిస్తుందని పోలీసులు తెలిపారు. మృతదేహం పక్కన పొడవాటి నీళ్ళ బాటిల్ సైతం కనిపిస్తుందని అన్నారు. అంతేకాకుండా మృతురాలు కాటాపురంలోని మూడవ అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్‌గా పనిచేస్తుంది. 35 సంవత్సరాల కాలంగా టీచర్‌గా చేస్తూ చినబోయినపల్లి నుంచి కాటాపురంకు రోజు అప్‌డౌన్ చేస్తుంది. ప్రతి రోజు ఉదయం స్వగ్రామం నుంచి 8 గంటలకు బయలుదేరి తాడ్వాయికు చేరుకుని అక్కడి నుంచి బస్సు ఎక్కి కాటాపురం చేరుకుంటుంది. అంగన్‌వాడీ విధులు ముగియగానే మళ్ళీ మధ్యాహ్నం బస్సుకు తాడ్వాయికు వెళ్ళేది. ఈ క్రమంలో మంగళవారం రోజున అంగన్‌వాడీ విధులు ముగిసే సరికి ఆలస్యం అయింది. బస్టాండ్‌కు వెళ్ళే లోగా బస్సు వెళిపోయినట్లు కుటుంబసభ్యులు పోలీసులకు తెలిపారు. తెలిసిన వారి బైక్‌పై వచ్చిందా ...? లేక మరేదైనా వాహనంపై వస్తున్న క్రమంలో నీళ్ళ వాగు వద్ద ఈ సంఘటన జరగడం అనుమానాలకు తావిస్తుందని అన్నారు. అంతేకాకుండా తన మెడలోని పుస్తెలతాడు, వెంబటి గల బ్యాగ్ సైతం, మొబైల్ కనిపించకపోవడంపై హత్య చేసిన దుండగులే పట్టుకెల్లవచ్చునని కుటుంబసభ్యులు పోలీసులకు తెలిపారు. ఇదిలా ఉండగా మృతురాలికి కొడుకు, కూతురు, సోదరులు, సోదరి, తల్లి సంఘటన స్థలానికి చేరుకుని రోధించసాగారు. ఎండలో వెళ్ళవద్దని సుజాతకు తాము పదే పదే చెప్పిందే చెప్పగా ఇవాళ ఒకరోజు మాత్రమే వెళ్తున్నానని, రేపటి నుంచి వెళ్ళనని చెప్పినట్లు రోధించసాగారు. మరుసటి రోజు తన బిడ్డ శవమై వాగులో కనిపించిందని లభోదిభోమని గుండెలు బాధుకున్నారు. అంతేకాకుండా 35 సంవత్సరాలకు పైగా కాటాపూర్‌లోనే అంగన్‌వాడీ వృత్తి చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు నోట్లో నాలుక వలే మెదిలేదని అన్నారు. సుజాతను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, మరెవ్వరికి ఇలాంటి సంఘటన జరగకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబసభ్యులు కోరారు. అదేవిధంగా కాటాపురం, చుట్టుపక్కల గ్రామాలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, తోటి అంగన్‌వాడీ టీచర్‌లు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అడవిలో జరిగిన ఈ పైశాచిక దుర్ఘటనపై కన్నెర్ర చేశారు. ఇదిలా ఉండగా ... దగ్గరి పరిచయం ఉన్న వ్యక్తులే నమ్మించి హత్యకు పాల్పడ్డారా అనే సందేహాలు సైతం వ్యక్తమవుతున్నాయి. అంగన్‌వాడీ టీచర్‌ను దారుణంగా హత్య చేసిన హంతకుల కోసం పోలీసులు గాలిస్తున్నట్లు పస్ర సీఐ శంకర్ విలేకర్లకు, అక్కడి వచ్చిన ప్రజలకు తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా జిల్లాలో ఒక అంగన్‌వాడీ టీచర్‌ను దారుణంగా హత్య చేయడం కలకలం రేపింది.



## న్యాక్ గ్రేడింగ్‌లో క్రియాశీల పాత్ర వహించిన విశ్వవిద్యాలయ బిల్డింగ్ డివిజన్

### -కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్

*యూనివర్శిటీ కేయూ, మే 15 ప్రభాతవార్త :*

విశ్వవిద్యాలయ బిల్డింగ్ డివిజన్ న్యాక్ గ్రేడింగ్‌లో క్రియాశీల పాత్ర వహించిందని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. బుధవారం విశ్వ విద్యాలయ బిల్డింగ్ డివిజన్‌లో అభివృద్ధి అధికారి ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి అధ్యక్షతన వైస్‌ఛాన్సాలర్‌గా పదవీ బాధ్యతల ముగింపు వస్తున్నా నేపథ్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో సన్మానం స్వీకరించ స్టాఫ్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరి కృషి ఉంటుందని, సమిష్టిగా ఉడి ముందుకు పోవాలన్నారు. ప్రభుత్వ రంగ యూని వర్శిటీలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. నిర్మాణాలు కూడా చేపట్టినట్లు, పార్ట్‌టైం, కాంట్రాక్టు బోధనా సిబ్బంది, బోధనేతర ఉద్యోగులకు వేతనాల పెంపు కూడా జరిగిందని తెలియచేశారు. న్యాక్‌గ్రేడింగ్ సమయంలో ఎన్నో అడ్డంకులు వచ్చాయని, వాటిని అన్నింటిని సమిష్టిగా ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈసందర్భంగా వైస్‌చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్‌ను బిల్డింగ్ డివిజన్ సిబ్బంది శాలువా, జ్ఞాపిక, పుష్ప గుచ్చాలతో సన్మా నించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, ఆచార్య ఆర్.మల్లికార్జున్‌రెడ్డి, దూర విద్య సంచాలకులు ఆచార్య వి.రామ చంద్రం, ఇంజనీర్‌లు పి.రామయ్య, జి.భవాని ప్రసాద్, ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య, ఆడిట్ ఆఫీసర్ లింగంపల్లి రాము, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## కాపురం చెరువులో బయటపడ్డ అరుదైన విగ్రహం

### -కాకతీయుల కాలం నాటి ఖిల్లాల సమీపంలోనే కాపురం చెరువు

*మల్హర్‌రావు, మే 15, ప్రభాతవార్త*



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని ఆమ్లెట్ గ్రామమైన కాపురంలో గల ప్రసిద్ధి చెందిన కాపురం చెరువులో బుధవారం అరుదైన విగ్రహం బయటపడింది. కాపురం ఖిల్లాలకు ఆనుకుని ఉన్న చెరువులో వేసవికాలం నేపథ్యంలో నీరు తగ్గడంతో అరుదైన విష్ణుమూర్తి యొక్క విగ్రహం బయటపడినట్లు స్థానికులు గుర్తించారు. కాకతీయులు నిర్మించిన కాపురం ఖిల్లాలు, కాపురం చెరువు ఎన్నో వందల సంవత్సరాల చరిత్ర కలిగి ఉందని, పురావస్తు శాఖ అధికారులు దృష్టి సారిస్తే మరిన్ని అరుదైన శిలలు, పురాతన కళాఖండాలు బయటపడుతాయని స్థానికులు తెలుపుతున్నారు.

## ప్రతి ఒక్కరికి వ్యాది నిరోదక టీకాలు అందించాలి

*బయ్యారం,మే15,ప్రభాతవార్త*



మండలంలోని ప్రతి ఒక్కరికి వ్యాది నిరోధక టీకాలు అందజేసి 100శాతం టార్గెట్‌ను పూర్తి చేయాలని జిల్లా డిప్యూటి డియంహెచ్‌వో డాక్టర్ అంబరీష అన్నారు. బుధవారం మండలంలోని బాలాజీపేట, గౌరారం, సైదుల్‌నగర్ గ్రామాల్లో వ్యాది నిరోదక టీకాలు కార్యక్రమాన్ని ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాదినిరోదక టీకాలు పూర్తిచేయడంలో జిల్లాను ముందు వరుసలో ఉంచాలన్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలను 12వారాలలోపు నమోదు చేయాలని, రెండు రెండు చెకప్‌లో స్థానిక ప్రాథమిక వైద్యాధికారితో చేయించాలని, 3,4చెకప్‌లు జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి పంపించా లన్నారు. అక్కడ స్త్రీల వైద్య నిపుణులు పరీక్షలు చేసి స్కానింగ్ తీసి చెకప్ చేసి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ వైద్యంపై గ్రామీణుల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా ప్రొగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్‌రెడ్డి, సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, గోపిచంద్, ఆరోగ్య కార్యకర్త అనిత, ఆశాలు వాణి, వనిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

*యూనివర్శిటీ కేయూ, మే 15 ప్రభాతవార్త :*

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ మొదటి సంవత్సరం, రెండవ సెమిస్టర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా పరీక్షలను కళాశాల ప్రొ.సుంకరి జ్యోతి సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బుధవారం నుంచి జూన్ 1వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు నిర్వహించబడుతాయని, పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టి నట్లు, ముఖ్యంగా ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని కరెంటు, మంచి నీటి వసతి కల్పిస్తున్నామని విద్యార్థులు 8.30గంటల కల్లా కళాశాలకు చేరుకోవాలని ప్రొ.జ్యోతి తెలిపారు.



# జాతీయ డెంగీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**-ఆరోగ్య విస్తరణ అధికారి రామకృష్ణ**

*మహబూబాబాద్,మే15,ప్రభాతవార్త*

నేడు జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని సబ్‌సెంటర్‌లలో డెంగ్యూ గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుందని ఆరోగ్య విస్తరణ అధికారి రామకృష్ణ తెలిపారు. జిల్లాలో డెంగ్యూ వ్యాదిని నిర్మూలించాలని ప్రతిజ్ఞ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు శుక్రవారం డ్రైడే నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తేనే డెంగ్యూను



తరిమికొట్టవచ్చన్నారు. దోమలను లార్వా దశలోనే ఆయిల్‌బాల్స్ వేసి నివారించాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచిం చారు. నేటి డెంగ్యూ దినోత్సవంలో ప్రతి ఒక్కరుపాల్గొనాలని సూచించారు.

## దేశంకోసం ప్రాణాత్యాగం చేసిన సుఖదేవ్

**-సుఖదేవ్ థాపర్ జయంతి వేడుకలు**

**-నేతాజి సేవాసమితి అధ్యక్షుడు డాక్టర్ నాగరాజు**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే15,ప్రభాతవార్త*



బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉరికంభాన్ని ఎక్కి వీరమరణం పొందిన సుఖదేవ్ ప్రాణత్యాగం గొప్పదని నేతాజి సేవాసమితి అధ్యక్షుడు డాక్టర్ నాగరాజు అన్నారు. బుధవారం సుఖదేవ్ 117వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం తమ అమూల్యమైన ప్రాణాలు త్యాగం చేసిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ థాపర్ వంటి వీరుల స్ఫూర్తితో భారతీయులంతా దేశభక్తి భావాలతో సనాతన ధర్మాన్ని, సంస్కృతిని కాపాడుకునేందుకు ఐక్యంగా ఉండి పోరాడాలన్నారు. లక్ష్మణ్, వివేక్, లక్ష్మినారాయణ, విశ్వనాథం, నాగేందర్, ముదిగొండ విశ్వనాథం, జయప్రకాష్ లోయ, శ్రీనివాస్, ప్రజ్వల్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలి

*దంతాలపల్లి,మే 15,ప్రభాతవార్త*



పుట్టినరోజును పురష్కరించుకుని వృద్దాశ్రమంలో పండ్లను పంపిణీ చేసె సామాజిక సేవాకార్యక్రమం అభినందనీయమని ఎన్‌ఎస్‌యుఐ మండల అధ్యక్షులు,భారత యాదవ సమితీ మండల అధ్యక్షులు వల్లపు యుగేందర్ అన్నారు.బుధవారం మండలంలోని పెద్దముప్పారం అమ్మఒడి వృద్దాశ్రమంలో యుగేందర్ పుట్టినరోజును పురష్కరించుకుని వృద్దులకు పండ్లను పంపిణీ చేసిన అనంతరం అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తన పుట్టిన రోజును పురష్కరించుకుని ప్రతియేటా పేద విద్యార్ధులకు విద్యా సామాగ్రితోపాటు ఈలాంటి పండ్ల పంపిణీ కార్యక్రమాలను చేపట్టం అనావాయితీగా చేస్తున్నామన్నారు.మనం ఎన్నెండ్లు బతికామనేది ముఖ్యం కాదని ఎంతమంది హృదయాల్లో నిలిచామనేది ముఖ్యమన్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హైమద్‌పాష,ప్రతినిధులు రావుల కిషన్‌రెడ్డి, మరళి,రహీం,మున్నా,మణి,వెంకటేష్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాపయ్యపేట రోడ్డుకు తాత్కాళిక మరమ్మత్తు పనులు

*చెన్నారావుపేట, మే 15, ప్రభాతవార్త*



మండలం లోని పాపయ్యపేట ప్రధాన రహదారికి బుదవారం మరమ్మత్తు పనులు చేపట్టారు. ఈ ప్రధాన రహదారి పలు చోట్ల గుంతలు పడి అధ్వానంగా మారిపోయింది. తిమ్మరాయినిపహాడ్ గ్రామం శత వసంతాల వేడుకలు నిర్వహిస్తుంది. ఈ మేరకు గ్రామస్తులు ప్రయాణికుల సౌకర్యార్ధం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏటుకూరి జయరాజు ఆధ్వర్యంలో తాత్కళిక మరమ్మత్తు పనులు చేపట్టారు. గుంతలు పడిన చోట మట్టి పోసి చదును చేశారు. కాగా ఇట్టి రోడ్డును విస్తరించి శాశ్వత నిర్మాణ పనులు చేయాలని పలువురు కోరుతున్నారు.

## భార్య మృతి కేసులో భర్తకు జీవితఖైదు

*చెన్నారావుపేట, మే 15, ప్రభాతవార్త*

కట్టుకున్న భార్య మృతిచెందిన కేసులో ప్రధాన నిందితుడైన భర్తకు జీవిత ఖైదు పడినట్లు ఎస్ఐ గూడ అరుణ్ తెలిపారు. మండలంలోని అక్కల్‌చెడ గ్రామశివారు లచ్చినాయక్‌తండాలో 2016సంవత్సరంలో తండాకు చెందిన మాలోతు రవి కట్టుకున్న భార్య రమను వరకట్నం వేదింపులకు గురి చేసి తీవ్రంగా కొట్టాడన్నారు. తీవ్ర గాయాలైన రమ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిందన్నారు. ఇందుకు కారకుడు భర్త రవి అంటూ మృతురాలి తండ్రి కొత్తగూడెం మండలం ఓటాయి గ్రామానికి చెందిన భూక్య జమ్లా ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందన్నారు. ఇట్టి కేసు వరంగల్‌లోని 1 ఎడిషనల్ డిస్ట్రిక్ సెషన్ కోర్టులో జడ్జి ప్రేమలత సమక్షంలో కేసు వాదోపవాదాలు జరిగాయన్నారు. సాక్షాదారాలను పరిశీలించగా భార్య మృతికి భర్త రవి కారణమంటూ నిర్ధారణ అయిందన్నారు. దీంతో నిందితుడు రవికి కోర్టు జీవిత ఖైదిగా తీర్పు వెలువరించడం జరిగిందన్నారు. కాగా భార్య హత్య కేసులో భర్తకు జైలు శిక్ష పండటం తండాలో చర్చనీయాంశంగా మారింది. తీర్పు అనంతరం నిందితున్ని ఖమ్మం జైలుకు తరళించడం జరిగిందన్నారు.

## తెలుగు ప్రేక్షకులకు తెలంగాణ థియేటర్స్ అసోసియేషన్ ఊహించని షాక్

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*



తెలుగు ప్రేక్షకులకు తెలంగాణ థియేటర్స్ అసోసియేషన్ ఊహించని షాక్ ఇచ్చింది.తెలంగాణ రాష్ట్రంలో 10రోజులపాటు థియేటర్లు బంద్ కానున్నాయి.ఆక్యుపెన్సీ తక్కువ ఉండటంతో తెలంగాణ రాష్ట్రంలో సింగిల్ స్క్రీన్ థియేటర్ల యాజమాన్యాలు తాత్కాలిక విరామం ప్రకటించాయి.శుక్రవారం నుంచి 10 రోజులపాటు షోలు వేయవద్దని తెలంగాణ థియేటర్స్ అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది.ఎన్నికలు అలాగే ఇతర కారణాలతో ఇటీవల పెద్ద సినిమాలు రిలీజ్ కావడం లేదు.దీంతో సినిమా హాళ్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. నగరాలతో పోలిస్తే పట్టణాలు అలాగే మండలాలలో ఇది మరింత దారుణంగా ఉందంటూ తెలంగాణ థియేటర్స్ అసోసియేషన్ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

## అనారోగ్య బాధితురాలికి మీకోసం మేమున్నాం టీం ఆర్థిక సహాయం

*చర్ల, ప్రభాతవార్త :*



చర్ల మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మజ్జూరి నాగేశ్వరరావు కుమార్తె కుమారి ఆరోగ్యంతో బాధతుండగా విషయం తెలుసుకున్న మీ కోసం మేమున్నాం టీం రూ.12వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం శేశెట్టి సాంబశివరావు, చింతా నాగబాబుల చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా టీం సభ్యులు మాట్లాడుతూ .. ఆర్థిక వితరణలు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచపోతాయని, ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ కూడా ముందుకొచ్చితమ వంతు సహకరించాలని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ కోరారు. ఈ కార్యర్కమంలో ముమ్మనేని అరవింద్, పరిటాల రమణ, దొడ్డ ప్రభుదాస్, కొంగూరు నర్సింహారావు, దొడ్డి తాతారావు, తాండవ రాయుడు, కొమరవరపు రవి, దొడ్డి సూరిబాబు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ దొంగతనం కేసులో ఒకరికి జైలుశిక్ష, జరిమాన

*మరిపెడ,మే15,ప్రభాతవార్త*



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా మచిలీపట్నం శివారు పాతరామన్నపేట గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు జరిమాన విదించారని మరిపెడ ఎస్సై తాహెర్‌బాబా తెలిపారు. బుధవారం పోలీస్ స్టేషన్‌లో వివరాలు తెలుపుతూ 2023సంవత్సరంలో మరిపెడ బంగ్లాకు చెందిన షేక్ సలీం ఈద్గాబజార్‌లో తన ఇంటి ముందు ద్విచక్ర వాహనం పెట్టి పడుకొని తెల్లవారి లేచి చూసే సరికి బైక్ కనపడకపోవడంతో మరిపెడ పోలీసులకు పిర్యాదు చేశాడు. అప్పటి ఎస్సై పవన్‌కుమార్ కేసు నమోదు చేశారు. కేసు విచారణ అనంతరం చార్జ్‌షీట్ దాఖలు చేసి కోర్టులో సాక్ష్యాదారాలు ప్రవేశపెట్టి పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.గణేష్ ఆనంద్ వాదించగా కేసు పూర్వాపరాలు పరిశీలించిన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత బైక్ దొంగతనానికి పాల్పడ్డ రెంటల నాగేంద్రబాబుకి ఒక సంవత్సరం జైలుశిక్షతో పాటు 500జరిమానా విదిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ సందర్భంగా కోర్టు కానిస్టేబుల్ నారాయణను తొర్రూరు డిఎస్పి సురేష్, సిఐ హతిరాం, ఎస్సై తాహెర్‌బాబాలు అభినందించినట్లు తెలిపారు.

## గొడవకు సంబంధించిన కేసులో ముగ్గురికి 2సం॥ జైలుశిక్ష

*మహబూబాబాద్,మే15,ప్రభాతవార్త*

మున్సిపాలిటి పరిధిలోని భట్టు అంజయ్య కాలనీకి చెందిన గొడవలకు సంబందించిన కేసులో ముగ్గురు వ్యక్తులకు రెండు సంవత్సరాల జైలు శిక్ష విదించినట్లు టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం 21/12/2020 నాడు భట్టు అంజయ్య కాలనీలో కొంతమంది వ్యక్తులు గొడవలు పడగా గొడవల్లో గాయపడ్డ దారంగుల సురేష్ పిర్యాదు మేరకు అప్పటి టౌన్ ఎస్సై అరుణ్‌కుమార్ ముగ్గురు వ్యక్తులైన సట్ల యాకయ్య, బమ్మెరబోయిన సంపత్, పూజ ఉపేందర్‌లపై కేసు నమోదు చేసి చార్జ్‌షీట్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో 13మంది సాక్ష్యుల వివరణలు విన్న జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సురేష్ ఒక్కొక్కరికి రెండు సంవత్సరాల జైలుశిక్షతో పాటు 3400జరిమానా విదించినట్లు తెలిపారు.

## ట్రాన్స్‌జెండర్‌లకు ప్రత్యేక ఓపి గది

*మహబూబాబాద్,మే15,ప్రభాతవార్త*

జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ట్రాన్స్‌జెండర్‌లకు ప్రత్యేకంగా ఓపి గదిని ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలోని గ్రౌండ్‌ఫ్లోర్‌లో రూమ్ నెంబర్ 15లో ట్రాన్స్‌జెండర్‌లకు ఓపి గదిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనిని జిల్లాలో ఉన్న ట్రాన్స్‌జెండర్‌లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కేయూ అడ్మిషన్‌ల డైరెక్టరేట్ సంయుక్త సంచాలకులుగా డా.భిక్షపతి



*యూనివర్శిటీ కేయూ, మే 15 ప్రభాతవార్త :*

కేయూ అడ్మిషన్‌ల డైరెక్టరేట్ సంయుక్త సంచాలకులుగా హిస్టరీ విభాగ ఒప్పంద అధ్యాపకులు డా.భిక్షపతిని నియమిస్తు రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈసందర్భంగా డాక్టర్ భిక్షపతిని పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# తగ్గిన మహిళా ఓటర్ల పోలింగ్ శాతం

తగ్గిన మహిళా ఓటర్ల పోలింగ్ శాతం

- ఓటర్లను రప్పించడంలో విఫలమైన నేతలు
- నల్లగొండ లోక్‌సభ పరిధిలో మహిళల పోలింగ్ 73.08 శాతం
- భువనగిరి లోక్‌సభ పరిధిలో మహిళల పోలింగ్ 75.37 శాతం
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే

*ప్రభాతవార్త, సూర్యాపేట:*
నల్లగొండ, భువనగిరి లోక్‌సభ స్థానాల పరిధిలో మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. అభ్యర్థుల గెలుపు ఓటమి మహిళా ఓటర్ల చేతుల్లో ఉందని భావించారు. మహిళా ఓటింగ్ శాతం ఎటువైపు మొగ్గుచూపితే సదరు పార్టీ అభ్యర్థి గెలుపొందుతారని ప్రతి ఒక్కరూ అనుకున్నారు. రాజకీయ విశ్లేషకులు కూడా అభ్యర్థులు గెలుపు ఓటములను మహిళా ఓటర్లే నిర్ణయిస్తారని ఆశించారు. అనుకున్న అంచనాలు తారుమారయ్యాయి. పోలింగ్‌లో పురుషులదే ఆధిక్యత కనిపిస్తుంది. ఓటర్లను రప్పించడంలో నేతలు విఫలమయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి. పనుల నిమిత్తము ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారిని పోలింగ్ రోజున రప్పించడంలో వివిధ పార్టీల అభ్యర్థులు, నాయకులు నిర్లక్ష్యం చేసిన ఫలితంగానే మహిళా పోలింగ్ శాతం తగ్గిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు ఒక ఆయుధమని, ఓటును సమర్థవంతంగా వినియోగించుకున్నప్పుడే సమర్థులు, సమర్థవంతమైన ప్రభుత్వము ఏర్పడుతుందని విస్తృతంగా ప్రచారం చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో పోలింగ్‌లో మహిళలు పాల్గొనక పోవడం గమనించదగ్గ విషయం. ఎక్కడ చూసినా ఇదే చర్చ కొనసాగుతుంది. వివిధ రంగాలలో పురుషులతోపాటు మహిళలు పోటీపడుతున్న సంగతి తెలిసిందే. కొన్ని చోట్ల మహిళలదే ఆధిక్యత కనిపిస్తుంది. ఈ నెల 13న జరిగిన లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో మాత్రం ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పోలింగ్ శాతంలో మహిళలు వెనకబడ్డారు. దీంతో వివిధ పార్టీల అభ్యర్థులు ఊహించిన అంచనాలు తలకిందులు అవుతున్నాయి. నల్లగొండ లోక్‌సభ పరిధిలో మహిళా ఓటర్లు 8,80,453 మంది ఉండగా 6,43,450 మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళల పోలింగ్ శాతం 73.08గా నమోదయింది. నల్లగొండ లోక్‌సభ స్థానం పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో 2,37,003 మంది మహిళలు ఓటింగ్‌లో పాల్గొనలేదు. అదేవిధంగా భువనగిరి లోక్‌సభ స్థానం పరిధిలో 9,10,030 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. 6,86,003 మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకోగా 75.37 శాతం మహిళా పోలింగ్ నమోదయింది. భువనగిరి లోక్‌సభ నియోజకవర్గంలో 2,24,087 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకోలేదు. దీంతో అభ్యర్థుల గెలుపు ఓటములపై ప్రభావం చూపనుంది. ఇది ఇలా ఉండగా నల్లగొండ లోక్‌సభ పరిధిలో పురుషుల ఓటింగ్ శాతం 74.99 శాతం నమోదు కాగా, భువనగిరి లోక్‌సభ పరిధిలో 78.20 శాతం పురుషుల ఓటింగ్ మహిళల కంటే ఎక్కువగా నమోదైనట్లు స్పష్టంగా తెలుస్తుంది. నల్లగొండ లోక్‌సభ స్థానంలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అత్యధికంగా 75.59 శాతం మహిళల పోలింగ్ నమోదు కాగా భువనగిరి లోక్‌సభ స్థానంలోని మునుగోడు నియోజకవర్గంలో అధికంగా 82.67 శాతం మహిళల పోలింగ్ నమోదయింది. దేవరకొండ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలలో తక్కువగా మహిళల పోలింగ్ నమోదైనట్లు స్పష్టమవుతుంది. దేవరకొండలో 69.21 శాతం మహిళల పోలింగ్ నమోదు కాగా, ఇబ్రహీంపట్నంలో 65.91 శాతం మహిళల పోలింగ్ నమోదయింది. ఇది ఇలా ఉండగా నల్లగొండ లోక్‌సభ పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో 17,651 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా 1.02 శాతం పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నమోదయింది. నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గానికి 2019లో జరిగిన పోలింగ్‌లో 74.13 శాతం పోలింగ్ నమోదు కాగా ఈ నెల 13న జరిగిన పోలింగ్‌లో 75.04 శాతం నమోదయింది. పోలింగ్ శాతాన్ని మాత్రం పెంచగలిగారు. అభ్యర్థుల గెలుపు ఓటములపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. గత రెండు మూడు రోజులుగా ఎక్కడ చూసినా పోలింగ్ సరళిని చర్చించుకోవడమే కనిపిస్తుంది. నలుగురు ఒకచోట చేరగానే లెక్కలు వేసుకోవడం సరిపోతుంది. మాట మాట పెరిగి పందాలు కాసుకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఓటరు దేవుళ్ళు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాల్సిందే.

## ఆలయాలకు మైక్ సెట్‌లు అందజేత

*గణపురం, మే 15, ప్రభాతవార్త*
మండలంలోని ధర్మారావు పేట రామంలోని హనుమాన్ దేవాలయం, ఎల్లమ్మ ఆలయాలకు హైదరాబాద్‌కు చెందిన సిద్దూరి సంపత్ రావు , శ్రీ ఉమా మహేశ్వర సేవా సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ఆధ్వర్యంలో 2మైక్ సెట్లను అందజేశారు. అట్టి మైక్ సెట్లను ఎల్లమ్మ గుడి నిర్వాహకులు నారగాని ఎల్లస్వామి గౌడ్, హనుమాన్ దేవాలయం నిర్వాహకులు ఆకుల దామోదర్‌లకు మైక్ సెట్ అందజేసి సంపత్ రావుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బెనికి రాజేందర్, గడ్డం చందర్, ఆకుల మధు, రాజోజ్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలనే చైర్మన్‌గా నియమించాలి
### జిల్లా దేవాదాయ అధికారికి వినతి

*అశ్వారావుపేట రూరల్, మే 15 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని వినాయకపురంలో వేంచేసి ఉన్న, ఆదివాసీల దైవంగా భావించే శ్రీ చిలకల గండి ముత్యాలమ్మ గుడికి ఆదివాసీలనే చైర్మన్‌గా నియమించాలని ఆదివాసీ గిరిజన సంక్షేమ సంఘం అశ్వారావుపేట మండల అధ్యక్షులు పాయ దుర్గారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా దేవాలయాల అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతములో ఆదివాసీలు పూజించే పకృతి దేవతలను, దేవాలయాలను ప్రభుత్వం గిరిజనేతరుల ముసుగులో ఆక్రమించుకుంటూ షెడ్యూల్ ప్రాంతంలో 1/70 యాక్టుకు తూట్లు పొడుస్తున్నారన్నారు. పీసా చట్టం కమిటీ అనుమతి లేకుండా ఆదివాసీ ప్రాంతంలో ఆదాయవనరులు కలిగిన దైవ క్షేత్రాలను ప్రభుత్వం ఆక్రమించుకొని దేవాదాయ శాఖ పరిధిలోకి తేవడం చట్ట విరుద్ధమని అన్నారు. షెడ్యూల్ ప్రాంతంలో ఆదాయ వనరుల నుండి అభించే 50శాతం ఆదివాసీల అభివృద్ధికి ఖర్చు చేయాలని అన్నారు. కాని ఆదివాసీ చట్టాలను ప్రభుత్వం ఉల్లంఘిస్తూ ఆదివాసీలకు అన్యాయం చేసిందని పేర్కొన్నారు. ముత్యాలమ్మ అమ్మవారి గుడి చైర్మన్‌గా గిరిజనేతరులను నియమిస్తూ వస్తున్నారని ఈసారి అలా కాకుండా ఆదివాసీలనే చైర్మన్‌గా నియమించాలని కోరారు.

## చందా ఇవ్వలేదని 20 కుటుంబాల గ్రామ బహిష్కరణ
### వడ్డెరంగాపురంలో ఆటవిక ఆచారం!?

*అశ్వారావుపేట రూరల్, మే 15 ప్రభాతవార్త:*
బొడ్రాయి ప్రతిష్ఠ వేడుకలకు చందా ఇవ్వలేదని 20 కుటుంబాల వారిని గ్రామ బహిష్కరణ చేస్తూ కుల పెద్దలు తీర్పు ఇచ్చిన ఆటవిక ఆచారం మండలంలో చోటు చేసుకుంది. ఈ క్రమంలో బాధిత కుటుంబాల వారు పోలీస్‌లకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిసింది. విషయానికి వస్తే గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠ జరుగుతున్న క్రమంలో గ్రామంలో గల వడ్డెరలు ప్రతీ ఇంటికి రూ.3వేలు ఇవ్వవల సిందిగా వడ్డెర కుల పెద్దలు ఆదేశాలు జారీ చేశారు. అయితే వీరిలో 20 కుటుంబాల వారు చర్చికి వెళ్ళడంతో మేము ఇవ్వలేమని తెలిపారు. దీంతో కుల పెద్దలు వారిని కులం నుండి వెలివేస్తున్నామని చెప్పి గ్రామంలో వీరికి ఎవరూ ఎవరూ సరుకులు ఇవ్వరాదని, ఎవరూ మాట్లాడరాదని తెలిపారు. ఎవరైనా మాట్లాడితే రూ.5వేలు తప్పు వేస్తామని పెద్దలు తెలపడంతో ఆ కుటుంబాల వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కంప్యూటర్ యుగంలో కుల కట్టుబాట్లతో కుటుంబాలను బహిష్కరించడం మండలంలో చర్చనీయాంశమైంది.

## అధైర్య పడకండి..పార్టీ అండగా ఉంటుంది
### -బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధూకర్
### -మృతుల కుటుంబాలను పరామర్శ



*మల్హర్‌రావు, మే 15, ప్రభాతవార్త*
మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన చల్ల చంద్రయ్య, మేనం బుచ్చయ్య, మునగాల సంపత్ రావు కుటుంబాలను బుధవారం బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్ పరామర్శించి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ..మృత కుటుంబ సభ్యులు మనో ధైర్యంతో ఉండాలని, పార్టీ అన్ని విధాల ఆదుకుంటుందని భరోసా కల్పించారు. పరామర్శలలో పిఏసిఎస్ ఛైర్మన్ చెప్యాల రామారావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాసరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నమనేని మధుసూదన్ రావు, ఎస్సీ సెల్ మండల నాయకుడు బూడిద సదానందం, నాయకులు మల్క రాజేశ్వరరావు, రావుల మొగిలి, తాండ్ర మల్లేష్, దేవరనేని రాజేశ్వరరావు తదితరులు ఉన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## దశదినకర్మలో పాల్గొన్న తాటి



*దమ్మపేట,ఏజెన్సీ,మే,15,ప్రభాతవార్త ;*
ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య దశదిన కర్మ టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వారావు పేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొని పుల్లయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బైటి రాజేష్, భూపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దురదపాడులో సామూహిక రక్తపరీక్షలు



*దమ్మపేట,ఏజెన్సీ,మే,15,ప్రభాతవార్త*
;మండల పిహెచ్‌సి పరిధిలోని దురదపాడు గ్రామంలో ప్రజలందరికి జిల్లా ఉప మలేరియా అధికారి గొంది వెంకటేశ్వర్లు అధ్వర్యంలో సామూహిక మలేరియా రక్తపరీక్షలు నిర్వహించారు. దురదపాడు గ్రామంలో ప్రజలం దరికి రక్తపరీక్షలు నిర్వహించామని, గ్రామంలో మలేరియా లక్షణాలు ఎవ్వరికి కనిపించాలేదని జిల్లా ఉప మలేరియా అధికారి గొంది వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమములో దమ్మపేట పిహెచ్‌సి డాక్టర్ మణిదీప్, సబ్‌యూనిట్ ఆఫీసర్ ఎ.వెంకటేశ్వరావు, సూపర్ వైజర్లు రామారావు, బద్రమ్మ,ఎ,ఎన్,ఎం,లు హెల్త్ అసిస్టెంట్ కిషోర్ రెడ్డి, ఆశలు పాల్గొన్నారు.

## మలేరియా నిర్ధారణ పరీక్షలు



*దమ్మపేట రూరల్ ,మే 15 ప్రభాతవార్త :*
మారుమూల ఏజెన్సీ గ్రామమైన దురదపాడులో బుధవారం మలేరియా జిల్లా ఉప అధికారి గొంది వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో మలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు ముమ్మరంగా జరిపారు. దమ్మపేట పిహెచ్ సి పరిధిలో ఉన్న ఈ గ్రామంలో గతంలో ఒక వ్యక్తికి మలేరియా సోకి ప్రాణాంతకంగా మారడంతో ముందస్తుగా ఈ గ్రామంలో మలేరియా వ్యాధి నిర్ధారణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వర్షాకాల సీజన్ ప్రారంభం కాకముందే తగు చర్యలు చేపట్టినట్లు గొంది వెంకటేశ్వరావు పేర్కొన్నారు. ప్రతి ఇంటికి ఎఎన్ఎం, హెల్త్ సూపర్‌వైజర్, హెల్త్ అసిస్టెంట్లు వెళ్ళి రక్తనమూనాలు సేకరించారు. ఎవరికీ ఎటువంటి మలేరియా వ్యాధి నిర్ధారణ కాకపోవడం పై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు మణిదీప్, సూపర్‌వైజర్ రామారావు, సబ్ యూనిట్ ఆఫీసర్ ఎ. వెంకటేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ కిషోర్‌కుమార్ రెడ్డి, ఎఎన్ఎం భద్రమ్మ, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

# పంటల అనంతర అవశేషాలను కాల్చడం
# లాభం కన్నా నష్టమే

**కొణిజర్ల, మే15,ప్రభాతవార్త:** పంటల అనంతర అవశేషాలను కాల్చడం లాభం కన్నా నష్టమే అధికంగా ఉంటుందని వ్యవసాయ అధికారులు ఏడిఏ కరుణశ్రీ, ఏవో బాలాజి బుధవారం మండల పరిధిలో మల్లుపల్లి గ్రామంలో పంట పొలాలు పరిశీలించి రైతుల కొరకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు రాబోయే వర్షాకాల వ్యవసాయ సాగు పద్ధతులపై సూచనలు తెలుపుతూ రైతులు, వరి, మొక్కజొన్న, పత్తి, మిరప పంట పూర్తయిన తర్వాత మిగిలిన పంటల అవశేషాలను ఎట్టి పరిస్థితుల్లోను కాల్చవద్దని, రైతులు పంట పూర్తయిన తర్వాత పంట అవశేషాలు కాల్చడం వలన రైతులు పొలం బాగుంటుంది. శుభ్రంగా ఉంటుంది అనుకుంటారు కాని పంట అవశేషాలు కాల్చడం వలన భూమిపై పొరల్లో ఉన్నా ఉపయోగపడే సూక్ష్మ జీవులు చనిపోతాయి. దీనివలన హాని చేసే సూక్ష్మజీవులు పెరుగుతాయి. దీనివలన పంట వేసిన తర్వాత వేరు కుళ్లడు, నారు కుళ్లడు వస్తుంది. పంట అంతా చనిపోయే ప్రమాదం ఉందని, వాణిజ్య పంట అయిన మిరప వేసిన రైతులు గత రెండు సంవత్సరాలుగా వేరు కుళ్లడు, నారు కుళ్లడు




వచ్చి పంట విపరీతంగా చనిపోవడం జరిగిందని, అందుకు ప్రధాన కారణం పంట అవశేషాలు కాల్చడం వలన భూమి భౌతిక స్థితి మార్పు వస్తుంది. భూమ మీద హాని చేసి సూక్ష్మజీవులు పెరిగి వేసిన ఎరువులు కూడా పంట సరిగా తీసుకోక దిగుబడులు తగ్గుతాయి. పెట్టుబడులు పెరుగుతాయి. పంట అవశేషాలు కాల్చడం వలన భీమిలో కార్బన్ శాంతం తగ్గుతుంది. అందువలన పంట అవశేషాలు కాల్చకుండా భూమిలో కలయ దున్నటం వలన భూమిలో కార్బన్ శాంతం పేరటమే కాకా భూమిలో నత్రజని శాతం పెరుగుతుంది. భూమి రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. పెట్టుబడి తగ్గుతుంది. రైతులు అందరూ పంట అవశేషాలు కాల్చకుండా కలయ దున్ని వాతావరణం కాలుష్యం తగ్గించాలని కోరుతూ వాతావరణం కాలుష్యం పెరిగి పోవడం వలన గుండె సంబంధం గల రోగాలు, ఊపిరితిత్తుల జబ్బులు రాకుండా ఉంటాయి. పంట అవశేషాలు కాల్చడం చట్టరీత్యా నేరం, రైతులు అందరూ సహకరించి పంట అవశేషాలు కాల్చవద్దని, ఆ విధంగా చేయడం వలన లాభం కంటే నష్టం అధికారంగా ఉంటుందని తెలిపారు. ఈరోజు ఈ అవగాహన కార్యక్రమం మల్లుపల్లి గ్రామంలో పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా ఏడిఏ కరుణశ్రీ, కొణిజర్ల మండల వ్యవసాయ అధికారి బాలాజి, ఏఈవో కుమార్‌రాజా, రైతులు పాల్గొన్నారు.

## చండూరు చెట్నీస్ బార్ అండ్ రెస్టారెంట్‌లో ఆహారంలో పురుగులు ప్రత్యక్షం

### నిర్లక్ష్య ధోరణితో యాజమాన్యం

**చండూరు రూరల్,15మే,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీలోని చెట్నీస్ బార్ అండ్ రెస్టారెంట్‌లో ఆహారంలో పురుగులు ప్రత్యక్షం కావడం కలకలం రేపుతోంది.ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోమవారం సాయంత్రం 7గంటల సమయంలో చండూరు మున్సిపాలిటీలో గల చెట్నీస్ బార్ అండ్ రెస్టారెంట్‌లోకి వెళ్లిన కస్టమర్లు మద్యం ,ఫుడ్ ఆర్డర్ చేస్తుండగా, ఆహారంలో కలుపుకోవడానికి టేబుల్‌పై నిల్వ ఉంచిన పెప్పర్ సాల్ట్ డబ్బా నిండా పురుగులు పారాడుతూ కనిపించాయి. సదరు బార్ అండ్ రెస్టారెంట్ సిబ్బందిని,యజమానిని వివరణ అడిగిన కస్టమర్లకు నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడంతో కంగుతిన్న కస్టమర్లు ఇక చేసేదిమి లేక వెనుతిరిగారు. అసహానానికి గురైన కస్టమర్లు అక్కడ పురుగులు పట్టి ఉన్న పెప్పర్ సాల్ట్ ,ఆహార పదార్థాలను ఫోటోలు ,వీడియోలు తీసి రెస్టారెంట్ యాజమాన్యం నిర్లక్ష్యపు తీరును బట్టబయలు చేశారు.అనునిత్యం రద్దీగా ఉండే బార్ అండ్ రెస్టారెంట్‌లో ప్రత్యక్షంగా కనిపించే టేబుల్‌మీద ఉన్నటువంటి ఉప్పు,పెప్పర్ సాల్ట్,టేబుల్స్ శుభ్రంగా లేక పురుగులుపట్టి ఉంటే , వారు రెస్టారెంట్ లోపల తయారు చేస్తున్నటువంటి సప్లై చేస్తున్న ఆహారంలో ,మద్యంలో ఇంకెన్ని ఘోరాలు జరుగుతున్నాయో ,ఎన్ని కల్తీలు జరుగుతున్నాయో,ఎన్ని పురుగులు పట్టి ఉన్నాయో అంటూ మీడియా ముందు ఆధారాలను చూపిస్తూ కస్టమర్లు వాపోయారు.చండూరు



మున్సిపాలిటీలో ఉన్న ఈ బార్ అండ్ రెస్టారెంట్‌లో బార్ యాజమాన్యం ,సిబ్బంది వినియోగదారుల మద్య క్రమం తప్పకుండా ప్రతి నిత్యం ఎన్నో గొడవలు జరుగుతుండటం పైఅధికారులు,సంబందిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో రెస్టారెంట్‌లో ఎన్నో అవకతవకలకు తావిస్తుందని చెప్పకనే చెప్పవచ్చుని స్థానిక ప్రజలంటున్నారు.ఇకనైనా ఉన్నతాధికారులు త్వరగా స్పందించి సదరు చట్నీస్ బార్ అండ్ రెస్టారెంట్‌పై చర్యలు తీసుకొని కస్టమర్లకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## అధైర్య పడవద్దు..అండగా మేమున్నాం

**మల్హార్‌రావు, మే 15, ప్రభాతవార్త**

మండలంలోని పాత రుద్రారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన జాడీ పోచమ్మ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు మృతురాలి కుమారుడు జాడీ మహేష్‌ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతరాలి ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. పరామర్శలో గ్రామశాఖ అధ్యక్షుడు చంద్రగిరి సంపత్, మొతుకు మహేష్, వేముల చంద్రమోహన్, చిగురు సది, పడగల లింగయ్య, దుద్దిల్ల సత్యం,



సభవట్ కిషన్, కంబాల శంకర్, జాడీ సమ్మయ్య, జాడి బాలరాజు, తదితరులు ఉన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### విశ్వనాథపల్లి ఆరోగ్య ఉప కేంద్రానికి కుర్చీల వితరణ



**కారేపలి, మే 15, ప్రభాతవార్త :** కారేపల్లి మండలం విశ్వనాథపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి విశ్వనాథపల్లి కి చెందిన షేక్ పెద్ద షరీఫ్ కూర్చీలను బుధవారం వితరణ చేశారు. తన తండ్రి నవాబ్ జ్ఞాపకార్థం 10 కూర్చీలను షేక్ పెద్ద షరీఫ్ ఉప కేంద్రం వైద్యురాలు డాక్టర్ మహేశ్వరి కి అందజేశారు. ఈ సందర్భంగా షరీఫ్ ను విశ్వనాథపల్లి గ్రామ ప్రజలు అభినందించారు. వైద్యురాలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామానికి అవసరమైన సేవ కార్యక్రమాలు చేయటానికి దాతలు షరీఫ్ ను ఆదర్శంగా తీసుకుని ముందుకు రావాలని పెద్దలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వల్లభనేని ప్రభాకర్ రావు, తాతా వెంకటేశ్వర్లు, వల్లభనేని మురళీ, ఏఎన్ఎం అంజలీ తదితరులు పాల్గొన్నారు.

### ఉసిరికాయలపల్లి గ్రామానికి మౌలిక వసతులు కల్పించాలి...



**కారేపలి, మే 15, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామానికి మౌలిక వసతులు కల్పించాలని బుధవారం వైరా నియోజకవర్గ శాసనసభ్యుడు మాలోత్ రాందాస్ నాయక్‌ను బోడ రవి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా గ్రామంలో వందలాదిమంది రైతులు పొలాలకు వెళ్ళే రహదారి మరమ్మత్తులు చేయకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ క్రమంలో ఎల్లబోయిన బిక్షపతి ఇంటి దగ్గర నుంచి శాంతినగర్ సమీపంలో ఇల్లందు టూ ఖమ్మం ప్రధాన రహదారికి వెళ్ళేందుకు దగ్గరగా ఉండే రహదారి గుంటలుగా ఏర్పడి వాహనదారులకు ముఖ్యంగా రైతులకు ఇబ్బందికరంగా మారుతుందని, వర్షాకాలం వస్తే పొలాలకు మందు కట్టలు సుమారు కిలోమీటర్ వరకు భుజాలపై మోసుకెళ్ళే పరిస్థితి నెలకొంటుందని పేర్కొన్నారు. శాంతినగర్ వెళ్ళాలంటే ఉసిరికాయలపల్లి, భాగ్యనగర్‌తండా, నడిమూరు, పోలంపల్లి, గుట్టకింద గుంపు గ్రామ ప్రజలకు దగ్గరగా ఉంటుందని, ఈ రహదారి తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయితీలో ఇల్లు లేని అనేక మంది నిరుపేదలు ఉన్నారని, వారందరికి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6గ్యారంటీలతో పాటు నిరుపేదలకు గృహలక్ష్మి పథకం అందేలా చూడాలని కోరినట్లు వినతిలో తెలిపారు. స్దానికులుగా స్పందించిన ఎమ్మెల్యే ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే గ్రామాలలో పర్యటించి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ రవి, అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి చూపు జూన్ 4 పైనే

## - బెట్టింగుల జోరు.. - కాయ్ రాజా కాయ్...

*కల్లూరు, మే 15, ప్రభాతవార్త*

అందరి జూన్ 4 పైనే నెలకొని ఉంది. అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు, ఓటర్లు అందరు కూడా జూన్ 4 పైనే ఆశలతో ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం అభ్యర్థుల భవితవ్యం గెలుపోటములపై మండల పరిధిలోని పలు గ్రామాలలో కార్యకర్తలు, నాయకులు జోరుగా బెట్టింగులకు పాల్పడుతున్నట్లు చర్చించుకుంటున్నారు. తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో కాకుండా, ఆంధ్రా పార్లమెంట్, శాసనసభ ఎన్నికలపై కూడా బెట్టింగుల జోరు కొనసాగుతోంది. ఫలానా వ్యక్తి గెలుస్తాడు అనే నమ్మకంతో ఇరువురు వ్యక్తుల మధ్య ఒప్పందాలతో అగ్రిమెంట్లతో లక్షలాది రూపాయలు బెట్టింగులతు మండలంలో కొనసాగుతున్నట్లు ఇరు పార్టీల మధ్య నాయకుల మధ్య చర్చలు కొనసాగుతున్నవి. ఇరు పార్టీల మధ్య నాయకులు మధ్య చర్చలు కొనసాగుతున్నవి. స్త్రీ, పురుషుల ఓటింగ్ సరళిని బట్టి కుల మతాలవారీగా సర్వే నిర్వహించి మెజార్టీపై తర్జన మర్జన పడుతున్నారు. ఇరు పార్టీల ఎవరెవరు ఎటు ఓటు వేశారు అనే విషయంపై కార్యకర్తలు, నాయకులు స్థానికంగా అంతర్గత సర్వేతో ఓటర్ల జాబితాను ముందు పెట్టుకుని చేస్తున్నారు. పెరిగిన ఓటింగ్ శాతంతో తమకే లాభం చేకూరుతుందని ఆశతో అభ్యర్థులు ఉన్నారు. ఓట్ల లెక్కింపు మరో 19 రోజులు ఉండటంతో ఎవరికి వారే బెట్టింగులలో బిజీగా ఉన్నట్లు చర్చ సాగుతోంది. మండల పరిధిలోని ప్రధాన పార్టీల నాయకులు, కార్యర్తలు ఓటర్ల జాబితాతో జల్లెడ పడుతూ మెజార్టీలను లెక్కిస్తున్నారు. మండలంలో కల్లూరు, ముచ్చవరం, చిన్నకోరుకొండి, మర్లపాడు, తాళ్ళూరు, పోచవరం, చెన్నూరు, పెద్దకోరుకొండి, పేరువంచ, బత్తులపల్లి గ్రామాలలో అధికార ప్రతిపక్ష నాయకులతో పాటు మరో జాతీయ పార్టీ కూడా మాకు ఓటింగ్ శాతం అనేది పెరిగిందంటూ ఫోన్‌లో సమాచారం తీసుకుంటున్నారు. గ్రామాలలో ఎంత మెజార్టీ వస్తుంది అనేది ప్రధాన పార్టీల నాయకుల అభ్యర్థులు తాజా సమాచారాన్ని నాయకులు, కార్యకర్తల ద్వారా అభ్యర్థులు తీసుకుంటున్నారు.

## ఆహ్లాదం, ఆశ్చర్యాన్ని కలిగిస్తున్న 100 సంవత్సరాల రావి చెట్టు





**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న సుమారు 100 సంవత్సరాల రావి చెట్టు ఆనందాన్ని, ఆహ్లాదాన్ని, ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ప్రతి సంవత్సరం ఏప్రిల్ మాసంలో ఆకులన్నీ పూర్తిగా రాలిపోయి కొద్ది రోజులపాటు ఎలాంటి ఆకులు లేకుండా బోసిగా ఆశ్చర్యంగా కనిపిస్తోంది. మే మాసం ప్రారంభం లోనే లేత ఆకులతో ఎంతో ఆహ్లాదంగా కనిపిస్తుంది. తర్వాత పూర్తిస్థాయి ఆకులతో నిండుగా ఎంతో పచ్చగా ఆనందం కనువించు చేస్తూ కనిపిస్తుంది. దాదాపు 100 సంవత్సరాల చరిత్ర గల ఈ రావి చెట్టు కింద వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసించారు. అనేక మంది ఉపాధ్యాయులు ఈ చెట్టు నీడలో తమ విద్యా బోధన గావించి అనేక మంది విద్యార్థులకు విద్యాదానం చేసి వారి కుటుంబ సభ్యులకు చక్కటి మార్గదర్శకత్వాన్ని అందించారు. దీంతో అనేకమంది గొప్పవాళ్లు కాగా ప్రతి ఒక్కరూ తమ జీవితంలో రాణించేలా విద్యను ఈ చెట్టు నీడలో అభ్యసించారు. ఆ పాఠశాలలో చదివిన ప్రతి విద్యార్థి తమ కుటుంబ సభ్యులకు పాఠశాల గురించి రావి చెట్టు గురించి తప్పకుండా తెలియజేస్తూ ఏదో ఒక సమయంలో చూపిస్తూ ఉంటారు. అంతటి గొప్పనైన చరిత్ర గల విలువైన ఈ రావి చెట్టు పెద్ద పెద్ద గాలులకు నేలరాలకుండా చుట్టూ గద్దెని కూడా ఏర్పాటు చేశారు. వేసవి సమయంలో అనేక మంది ఈ చెట్టు కింద కూర్చుని సంతోషంగా గడుపుతారు.

## ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

*గణపురం, మే 15, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాల, జూనియర్ ఖళాశ్శాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని ప్రిన్సిపాల్ సుమన్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 25వ తేదీ లోగా దగ్గరలోని మీసేవా కేంద్రంలో సంబంధిత వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. ప్రతి గ్రూపులో 40సీట్లు, బాలికలకు పరిమిత సంఖ్యలో ఉచిత హాస్టల్ సదుపాయం ఉంటుందని ప్రిన్సిపాల్ సుమన్ తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థినీ, విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## ప్రమాదవశాత్తు గీతా కార్మికుడికి గాయాలు

*భూపాలపల్లి రూరల్, మే 15, ప్రభాతవార్త*

భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామంలో గీత కార్మికుడు బుర్ర శంకర్(43) అనే వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..గీతా కార్మికుడు రోజువారి వృత్తిలో భాగంగా బుధవారం తెల్లవారుజామున తాడిచెట్టు గీస్తుండగా తాడిచెట్టు పైనుండి కింద పడిపోయి తీవ్ర గాయాల పాలయ్యాడు. వెంటనే అతనిని స్థానికులు భూపాలపల్లిలోని ప్రయివేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. గీతా కార్మికునికి భార్య, కుమారుడు, ఒక కూతురు ఉన్నట్లు తెలిసింది. ప్రమాదవశాత్తు గాయపడ్డ గీత కార్మికున్ని ప్రభుత్వం ఆదుకోవాలని గీతా కార్మికులు కోరారు.

## నూతన హాస్టల్ డైరెక్టర్‌గా పదవీబాధ్యతలు స్వీకరించిన ప్రొ.సమ్మయ్య

*యూనివర్సిటీ కేయూ, మే 15 ప్రభాతవార్త :*

కేయూ హాస్టల్ డైరెక్టర్‌గా ఫార్మసీ కళాశాల ఆచార్య డీన్ గాదె సమ్మయ్య బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సమ్మయ్య గతంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ అండ్ హెడ్‌గా, బీఓఎస్ చైర్మన్‌గా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా పదవీ బాధ్యతలు నిర్వర్తించారు. హాస్టల్ డైరెక్టర్‌గా నియమితులైన ఆచార్య సమ్మయ్యకు డాక్టర్ ఎల్‌పి.రాజ్‌కుమార్, డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ రాజకుమార్, డాక్టర్ బ్రహ్మయ్య, డా.సురేష్, డా.మధుకర్‌రావు, డా.రామచందర్, డా.రాధిక, డా.ఉషాకిరణ్మయి, స్వప్న, లక్ష్మీ, అన్ని హాస్టల్స్ కేర్‌టేకర్స్, హాస్టల్ ఆఫీస్ సిబ్బంది రజిత, భాస్కర్, చిరంజీవి, నవీన్ తదితరులు అభినందనలు తెలిపారు.

## ఆర్ట్స్ కళాశాల డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

*యూనివర్సిటీ కేయూ, మే 15 ప్రభాతవార్త :*

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ మొదటి సంవత్సరం, రెండవ సెమిస్టర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. పరీక్షలను కళాశాల ప్రొ.సుంకరి జ్యోతి సందర్శించి పరిశీలించారు. బుధవారం నుంచి జూన్ 1వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు నిర్వహించబడుతాయని, పరీక్షల నిర్వహణలో ముఖ్యంగా ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని కరెంటు, మంచినీటి వసతి కల్పిస్తున్నామని విద్యార్థులు 8.30గంటల కల్లా కళాశాలకు చేరుకోవాలని ప్రొ.జ్యోతి తెలిపారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

*కల్లూరు, మే 15, ప్రభాతవార్త*

సత్తుపల్లి నియోజకవర్గంలో త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను ఏర్పాట్లు పూర్తైనట్లు అదే విధంగా ఓటర్ల జాబితా కూడా రెండు మూడు రోజుల్లో కార్యాలయంకు రానున్నట్లు ఎమ్మెల్యే ఎన్నికల సహాయ అధికారి రాజేంద్ర తెలిపారు. కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఏన్కూరులో రెండు కేంద్రాలు, కల్లూరులో నాలుగు పోలింగ్ కేంద్రాలు, పెనుబల్లిలో రెండు సత్తుపల్లిలో 10 కేంద్రాలు, వేంసూరులో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎమ్మెల్సీ ఎన్నికలకు 17,218 మంది పట్టభద్రులు తమ ఓటుకు దరఖాస్తులు చేసుకున్నారని ఆర్డీఓ తెలిపారు. ఈ నెల 27వ తేదీన జరిగే ఈ ఎన్నికలకు ఉదయం గం. 8.00ల నుంచి సాయంత్రం గం. 4.00ల వరకు ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. మరో రెండు రోజుల్లో ఓటర్ల జాబితా పోలింగ్ సిబ్బంది వివరాలు పూర్తిగా, తెలియపరుస్తానని పేర్కొన్నారు.

## రాయల మృతి పట్ల ఎంపి, పలువురు సంతాపం



*సత్తుపల్లి, మే 15, ప్రభాతవార్త:*

ఖమ్మం జిల్లా మాజీ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు అకాల మృతి చెందారు. బుధవారం ఆయన మృతి వార్త తెలుసుకున్న బీఆర్‌ఎస్‌పార్టీ నేతలు, ఖమ్మంజిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసుధన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, జెడ్పీచైర్మన్ కమల్‌రాజు లు హుటాహుటిన సికింద్రాబాద్‌లోగల యశోద హాస్పిటల్‌కు చేరుకొని రాయల వెకంట శేషగిరి పార్థీవదేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. ఆయన అకాల మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థించారు.

## రైతులకు పచ్చిరొట్ట వరి విత్తనాలు అందించాలి

### రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి భాస్కరరావు



*సత్తుపల్లి, మే 15, ప్రభాతవార్త:*

వర్షాకాలం పంటలు వేసేందుకు సమయం సమీపిస్తున్న దృష్ట్యా రైతుల పొలాలకు అవసరమైన పచ్చి రొట్ట విత్తనాలను అందించాలని తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొంతు భాస్కర్‌రావు వేంసూరు మండల వ్యవసాయ అధికారికి కార్యాలయంలో బుధవారం సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చి రొట్ట విత్తనాల పంపిణీతో పాటు రైతులకు రైతు బంధు నిధులు వారి వారి ఖాతాల్లో జమచేయాలని, గ్రామ సభలు ఏర్పాటు చేసి వరి వంగడాలపై అవగాహన కల్పించాలని అవసరమైన వరి విత్తనాలు అందబాటులో ఉండే విధంగా చూడాలని వినతిపత్రంలో కోరారు. రైతు బంధు, రైతు భరోసా మిగిలిన రైతుల ఖాతాల్లో జమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్న పాపానికి రెండు నెలల క్రితం భార్య పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువకముందే బుధవారం భర్త ఉరి వేసుకుని మృతి చెందాడు. భువనగిరి మండలం చీమల కొండూరు గ్రామానికి చెందిన కట్కూరు మనోహర్, పల్లెర్ల భూమిక రెండు నెలల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. కుటుంబ తగాదాల వల్ల భార్య పురుగుల మందు తాగి మృతి చెందిన ఘటనలో రెండు నెలల క్రితం కేసు కాగా జైలు శిక్ష అనుభవించిన మనోహరం సోమవారం చీమల కొండూరుకి చేరుకున్నాడు. బుధవారం ఉరివేసుకుని మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని భువనగిరి ఏరియా హాస్పిటల్‌కి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## కారణం లేకుండా సిజేరియన్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

### -జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ శిల్పిని



భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

మహిళలకు కాన్పులో ఏ కారణం లేకుండా సిజేరియన్ చేస్తే ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తప్పవని జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ శిల్పిని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని కేకే నర్సింగ్ హోమ్, నిర్మల హాస్పిటల్, జయలక్ష్మి హాస్పిటల్‌లలో ఆకస్మిక తనిఖీ నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై.పాపారావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి, హాస్పిటల్ పనితీరును పరిశీలించారు. ఆస్పత్రుల నిర్వహనలో అసంతృప్తి వ్యక్తం చేశాసరు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో నిబంధనలకు విరుద్ధంగా పలు ఆస్పత్రులలో సాదరణలు కాన్పుల కంటే సిజేరియన్ కాన్పులు ఎక్కువగా చేస్తున్నారని మండిపడ్డారు. కాన్పు విషయంలో ప్రతి గర్భవతులను సిజేరియన్ చేస్తే ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని అన్నారు. ఏ కారణం లేకుండా సిజేరియన్ చేస్తే కఠిన చర్యలు తీసుకొని హాస్పిటల్‌ను సీజ్ చేస్తున్నామని హెచ్చరించారు. మహిళలకు కాన్పులలో అవసరం లేకున్నా సిజేరియన్ చేస్తే అనేక అరోగ్య సమస్యలు తలెత్తి అనారోగ్యాలకు కారణాలు అవుతారని అన్నారు. అవసరం లేకున్నా సిజరిన్ చేస్తే, తల్లులకు శరీరంలో హిమోగ్లోబిన్, ఐరన్, పోలిక్ యాసిడ్, బీ6, బి12తో పాటు క్యాల్షియం, విటమిన్ సీ, విటమిన్ డిలు నరాల బలహీనత ఏర్పడి అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. గతంలో ప్రభుత్వ నిబంధనలు పాటించలేదని ప్రిన్స్ హాస్పిటల్, మహేంద్ర హాస్పిటల్, గాయత్రి హాస్పిటల్‌లకు నోటీసులు ఇవ్వడం జరిగిందని, తిరిగి వారి విచారణ అనంతరం జిల్లా కలెక్టరన ఆదేశాలనుసారం తదుపరి చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు గర్భధారణ సమయంలో గర్భిణీ స్త్రీలు డాక్టర్ సలహాలు పాటించి 9 నెలలు నిండే వరకు ఆరోగ్యాలను కాపాడుకొని సాధరణ కాన్పులకు ముగ్గు చూపాలని తెలిపారు. గర్భిణీలు డెలివరీ విషయంలో ఉమ్మనీరు లోపం రాకుండా రక్త శాతం పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ శిల్పిని, డాక్టర్ యశోద, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుమన్ కళ్యాణ్, డెమో మధుసూదన్ రెడ్డి, సిహెచ్ఓ నగేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ ను ఢీకొన్న కారు ఒకరికి తీవ్ర గాయాలు

కామేపల్లి, మే 15 ప్రభాతవార్త:

మోటార్ సైకిల్‌ను కారు ఢీకొట్టడంతో ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన ఇల్లందు, ఖమ్మం ప్రధాన రహదారిలోని కామేపల్లి క్రాస్ రోడ్‌లో బుధవారం చోటుచేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి....ఇల్లందు సమీపంలోని లలితాపురానికి చెందిన మేకల నరేష్ మోటార్‌సైకిల్‌పై ప్రయాణిస్తుండగా వెనుక నుండి కారు వేగంగా వచ్చి ఢీకొది.దీంతో అతనికి తీవ్రగాయాలు అయ్యాయి.గాయపడిన అతనిని చికిత్స నిమిత్తం స్థానికుల 108లో ఖమ్మం వైద్యశాలకు తరలించారు.

## కామేపల్లిలో వికసించిన మే పుష్పాలు

### అరుదైన పుష్పాలను తిలకించేందుకు ఆసక్తిని కనపరుస్తున్న గ్రామస్తులు

### అందరినీ అబ్బుర పరుస్తున్న పూలతోట





కామేపల్లి, మే 15 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కామేపల్లిలో అరుదైన మే పుష్పాలు వికసించాయి.రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి కేశగాని తిరపతయ్య, కనకలక్ష్మీ దంపతుల నివాస గృహం ఆవరణలోని పూలతోటలో మే పుష్పాలు వికసించాయి.కేవలం ఏడాదిలో ఒకసారి మే నేలలోనే వికసించే పుష్పాలు ఇక్కడ వికసించటం జరిగింది.వికసించిన పుష్పాలను బుధవారం తిలకించేందుకు గ్రామస్తులు ఆసక్తిని కనపరిచారు.మహిళలు, యువకులు, స్థానికులు అరుదైన మే పుష్పాలు వికసించడంను చూసి అబ్బురపడి ఆనందాన్ని వ్యక్తం చేశారు.తిరపతయ్య దంపతులు ఇంటి ఆవరణంలో పూలు, పండ్ల చెట్లతోపాటు నీడనిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే రీతిలో తోటను కన్నబిడ్డలలా పెంచి ఆదర్శంగా నిలవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణంలో పచ్చని మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంపొందించి కాలుష్య మహమ్మారిని తరిమేసి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందమ యంగా జీవించాలని కేశగాని తిరపతయ్య, కనకలక్ష్మీ దంపతులు ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కేశగాని నాగయ్య, గాదె నాగయ్య, కోటగిరి రాము, గాదె కృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్య ను పరామర్శించిన రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి

కామేపల్లి, మే 15 ప్రభాతవార్త:



ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు రామ్‌రెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు ఏపూరి మహేంద్రకుమార్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, షేక్ ఫత్తే మహమ్మద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, ఎంపీటీసీలు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య బుధవారం పరామర్శించారు.ఎమ్మెల్యే తండ్రి కోరం పుల్లయ్య మృతి చెందడంతో వారి దశదిన కార్యక్రమంలో వారు పాల్గొని ఎమ్మెల్యే కనకయ్య వారి సోదరుడు సురేందర్‌ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా పుల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పుల్లయ్య మృతి తీరనిలోటు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముక్తి సాంబశివరావు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, నల్లమోతు వెంకటనర్సయ్య, తోటకూరి భద్రయ్య, పర్శు, మాజీ సర్పంచులు లకావత్ సునీత, కొడెం సులోచన, దొడ్ల వేణు, వినోద్, బోడ రాజేష్, గోపి, భట్టు నాను, పాటి బండ్ల ప్రసాద్, భూక్య నాగేంద్రబాబునాయక్, రాయల లక్ష్మయ్య, ధనియాకుల హన్మంతరావు, టీడీపీ నాయకులు తోటకూరి శివయ్య తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## వృద్ధురాలు మెడలోని బంగారు గొలుసు చోరీ

నేలకొండపల్లి, మే 15 ప్రభాతవార్త:



చెన్నారం గ్రామంకు చెందిన అర్వపల్లి రాజ్యలక్ష్మి అనే వృద్ధురాలు మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసును గుర్తు తెలియని ఇద్దరు దొంగలు బలవంతంగా లాక్కుని ఉడాయించినట్లు బుధవారం నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. కిరాణ వ్యాపారం చేస్తున్న అర్వపల్లి రాజ్యలక్ష్మి ఇంట్లోకి మంగళవారం రాత్రి ఇద్దరు గుర్తు తెలియని దొంగలు లోనికి జొరబడి ఈ చోరీకి పాల్పడ్డారు. దీని విలువ రూ.2లక్షల 10వేలు ఉంటుందని అంచనా. ఈ విషయమై బాధితురాలు అర్వపల్లి రాజ్యలక్ష్మి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసారు. నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

## సెల్‌టవర్ రూమ్‌లో జనరేటర్ చోరీ

నేలకొండపల్లి, మే 15 ప్రభాతవార్త:




నేలకొండపల్లి లోని సాయిబాలాజీ థియెటర్ ప్రక్కన గల ఎయిర్‌టెల్ సెల్‌టవర్ రూమ్‌లో మంగళవారం అర్ధ రాత్రి గుర్తుతెలియని దొంగలు తాళ్ళం పగులగొట్టి ఆల్టర్‌నేటర్ జనరేటర్‌ను చోరీ చేసి ఎత్తుకుపోయినట్లు స్థానికులు చెప్పారు. దీని విలువ దాదాపు రూ.70వేలు ఉంటుందని సెల్‌టవర్ పవర్ టెక్నీషియన్ తెలిపారు.

## రాయల మృతికి బిఆర్ఎస్ నేతల సంతాపం

నేలకొండపల్లి, మే 15 ప్రభాతవార్త:

డిసిఎంఎస్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు రాయల శేషగిరిరావు ఆకస్మిక మృతి పట్ల నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, డిసిఎంఎస్ డైరక్టర్, పైనంపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. రాయల శేషగిరిరావు మృతి బిఆర్ ఎస్ పార్టీకి తీరని లోటని వారు చెప్పారు. మృతుడు రాయల శేషగిరిరావు కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## చెరువు అక్రమణకు పాల్పడిన ఇరువురిపై కేసు నమోదు



వేములపల్లి ప్రభాతవార్త:

చెరువును పుడబోసి హద్దులు తొలగించి అక్రమణకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు వేములపల్లి ఎస్ఐ దాచేపల్లి విజయ్ కుమార్ తెలిపారు. మండలంలోని బుగ్గబాయిగూడెం గ్రామానికి చెందిన కేతనపల్లి శ్రీనివాస్ రెడ్డి, పుట్ట మహేష్‌లు కలిసి టీఎస్ 05 ఇజెడ్ 7550 జేసీబీ, 7 ట్రాక్టర్లతో బుగ్గబావిగూడెం గ్రామ శివారులోని నియామాత్ ఖాన్(పెద్ద చెరువు) చెరువులోకి అక్రమంగా ప్రవేశించి చెరువును ఆక్రమించుకొని హద్దులను తొలగించి అధికారులు అనుమతి లేకుండా చెరువు మట్టిని త్రవ్వి కొత్తగా నఖిలి హద్దులతో చెరువు శిఖం పోస్తున్నారని సమాచారం మేరకు నీటిపారుదల శాఖ మండల అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్.సాయిరెడ్డి ఫిర్యాదు మేరకు ఇరువురిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత





## విధుల్లో ఉన్న సాయుధ బలగాల వివరాలు అడిగి తెలుసుకున్న జిల్లా రిటర్నింగ్ అధికారి వి.పి.గౌతమ్

**ఖమ్మం, ప్రభాతవార్త:**

స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. బుధవారం రిటర్నింగ్ అధికారి, ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలను సందర్శించి, భద్రతను పరిశీలించారు. 7 ఆసెంబ్లీ సెగ్మెంట్లకు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలను పరిశీలించి, విధుల్లో ఉన్న సాయుధ బలగాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూంల వద్ద ఏర్పాటు చేసిన లైట్లు 24 గంటలు ఆన్‌లో ఉంచాలన్నారు. స్ట్రాంగ్ రూం సిసి కెమెరాల వ్యూ కోసం ఏర్పాటు చేసిన ఎల్ఇడి తెరలను పరిశీలిం, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్ట్రాంగ్ రూంల పరిశీలనకు ఎంట్రీ పాస్ ఉన్న అభ్యర్థులు, ఏజెంట్లకు అనుమతించాలని ఆయన తెలిపారు. కౌంటింగ్ రూంల ఏర్పాటు పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నిరంతరం అప్రమత్తంగా వుంటూ, భద్రతా చర్యలు చేపట్టాలని రిటర్నింగ్ అధికారి అన్నారు. ఈ సందర్భంగా శిక్షణ ఐపిఎస్ పి.మౌనిక, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి ప్రసాదరావు, ఆర్అండ్‌బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించిన యంత్రాంగానికి ధన్యవాదాలు

## -అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో దామోదర్‌రావు



**భద్రాచలం, ప్రభాతవార్త :**

మహబూబాబాద్ (ఎస్టీ) పీసీ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సజావుగా జరగడం పట్ల 119- భద్రాచలం (ఎస్టీ) నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి /ఆర్డీవో దామోదర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మార్చి 16 నుంచి నోటిఫికేషన్ ఏప్రిల్ 18 నాటి నుంచి మే 13న పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల నిర్వహణలో నియోజకవర్గం ప్రజల సహకారం, వారి యొక్క భాగస్వామ్యం మరువలేనిదన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా జరగడానికి సహకరించిన వివిధ పార్టీల రాజకీయ ప్రజాప్రతినిధులకు, ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు. సమస్యాత్మక ప్రభావిత మండలాలైన దుమ్ముగూడెం, చర్ల మండలాలలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని, ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులకు, అధికారులకు భద్రాచలం నియోజకవర్గంలో మండలాల ప్రజలకు ముఖ్యంగా పాత్రికేయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భద్రాచలం నియోజకవర్గం ఎన్నికలు సజావుగా జరగడానికి ప్రత్యేక బాధ్యత తీసుకుని విధులు నిర్వహించిన భద్రాచలం తహసిల్దార్ శ్రీనివాస్, ఎలక్షన్ డీటీ మణిధర్,

ఏఈవో వెలుపుల శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బందికి పేరుపేరునా అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు.

# ఆక్రమణకు గురవుతున్న ఆలయ భూములను కాపాడండి

## -ఎమ్మార్వోకు సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ ప్రజాపంద వినతి



**చర్ల, ప్రభాతవార్త :**

సీపీఐ ఎంఎల్ మాస్ లైన్(ప్రజాపందా) పార్టీ చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ఆక్రమణకు గురవుతున్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ప్రభుత్వ భూమిని కాపాడాలని చర్ల ఎమ్మెర్వోకి బుధవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ మాట్లాడుతూ.. రెవెన్యూ అధికారులు సర్వే నెంబర్ 117లో ఆక్రహనకు గురవుతున్న ఆలయ ప్రభుత్వ భూములను కాపాడాలని అన్నారు. ఆలయానికి కేటాయించిన భూమిని సర్వే చేపించి చుట్టూ సరిహద్దులు వేపించాలని కోరారు. ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని అన్నారు. ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న కట్టడాలను నిర్మాణాలను నిలుపుదల చేయాలని, ఆ భూమిని రెవెన్యూ వారు ఆధీనం చేసుకోని దేవాలయానికి అప్పగించాలని కోరారు. ఆక్రమణకు పాల్పడ్డ వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మళ్లీ ఇలాంటి ఆక్రమణలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనంతరం చర్ల మండలం ఎమ్మార్వోకి వినతిపత్రం అందించడం జరిగింది. ఎమ్మార్వో మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపించి రానున్న పది రోజుల్లో చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు నిర్మిస్తే వాటిని నిలుపుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్(ప్రజాపంథా) చర్ల మండల కార్యదర్శి కొండ కౌశిక్, చర్ల మండల నాయకులు చెన్నం మోహన్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# మావోలు అమర్చిన మందుపాతర పేలి దెబ్బతిన్న పోలీసు వాహనం

**చర్ల, ప్రభాతవార్త :**




పోలీసులే లక్ష్యంగా అమర్చిన మందుపాతర పేలి పోలీసు వాహనం దెబ్బతిన్న సంఘటన బుధవారం ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో చోటుచేసుకుంది. ఈ మేరకు బీజాపూర్ ఎస్పీ జితేంద్రయాదవ్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు పోలీసులే లక్ష్యంగా మందుపాతరను అమర్చగా, ఆ మందుపాతరపై పోలీసు వాహనం ఎక్కడంతో ముందు భాగం దెబ్బతిన్నది. ఫర్సెగఢ్ పోలీస్ స్టేషన్ ఇన్చార్జ్ ఆకాష్ మసీహ్ కారులో బీజాపూర్ జిల్లా కేంద్రానికి బయలుదేరాడు. సోమన్‌పల్లి-రాణిబోడ్లి మధ్య గన్నంనాలా సమీపంలో ఈ పేలుడు సంభవించిందని, వాహనంలో పోలీస్ స్టేషన్ అధికారితో పాటు ఓ కానిస్టేబుల్ కూడా ప్రయాణిస్తుండగా .. పోలీస్ స్టేషన్ ఆఫీసర్, కానిస్టేబుల్ ఇద్దరూ సురక్షితంగా ఉన్నారని పేర్కొన్నారు. పేలుడు ధాటికి వాహనం ముందు భాగం దెబ్బతిన్నదని, ఈ ఘటనపై ఫర్సెగఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదయ్యిందని ఎస్పీ జితేంద్ర యాదవ్ ధృవీకరించారు.

# గిరిజనులు డెంగ్యూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

## -ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

**భద్రాచలం, ప్రభాతవార్త :**



భద్రాచలం ఏజెన్సీ ఏరియా లోని ఆదివాసీ మారుమూల గిరి జన గ్రామాలలోని గిరిజన కుటుంబాలలోని కుటుంబ సభ్యులు అస్వస్థతకు గురి అయితే వెంటనే దగ్గరలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్ళి వైద్య చికిత్సలు చయించుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 16వ తేదీన గురువారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ ప్రజలందరూ బాధ్యతగా తీసుకుంటూ తమ వీధిలో కానీ ఇంటి పరిసరాల్లో కానీ గుంటలలో నీళ్ళు నిల్వ లేకుండా చూసుకోవాలని, అదేవిధంగా కొబ్బరి చిప్పలలో, పాత టైర్స్‌లలో నీటి తొట్టిలలో, రోకళ్ళలో నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ ఉండాలని, అనుకోకుండా జ్వరం కానీ, ఏదైనా అస్వస్థత కలిగితే దగ్గరలో ఉన్న ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలను సంప్రదించాలని, వారు మీకు అన్ని విధాలుగా సహాయ సహకారలు అందిస్తారని అన్నారు. వర్షం కాలం సమీపిస్తుందని, కావునా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ తమ తమ కుటుంబాలు అనారోగ్యం భారిన పడకుండా తమను తాము రక్షించుకోవాలని ఆయన కోరారు.